నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
శుక్రవారం సెప్టెంబర్ 27 , 2024 www.navatelangana.com

మంచినీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

- ఎమ్మెల్యే బాలునాయక్



నవతెలంగాణ- దేవరకొండ

గ్రామాల్లో మంచినీటి సమస్య తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అధికారులకు సూచించారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆర్డబ్ల్యూఎస్ మిషన్ భగీరథ అధికారులు ఏర్పాటు చేసిన మంచి నీటి సరఫరా సహాయకుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు . ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, డీఈ నగేష్ , ఏఈ లు యువరాజు, ధనుంజయ, మాజీ ఎంపీపీ నల్లగా సు జాన్ యాదవ్, కుర్ర రామ్ సింగ్ ,కిన్నెర హరికృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధితో యువత ఆర్థికంగా ఎదగాలి

నవతెలంగాణ -నకిరేకల్



స్వయం ఉపాధితో యువత ఆర్థికంగా ఎదగాలని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. గురువారం నకిరేకల్ పట్టణంలోని కనకదుర్గ దేవాలయం సమీపంలో కట్టంగూరు మండలం బొల్లెపల్లి గ్రామానికి చెందిన మురళి, శంకర్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన బెల్లం టీ స్టాల్, బస్టాండ్ సమీపంలో ఏపూరి రవిచంద్ర ఏర్పాటుచేసిన బెల్లం టీ స్టాల్స్ ను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

పాలనాధికారి తీసుకునే నిర్ణయాలకు..

కిందిస్థాయి అధికారులే కారణమా..?

- అకారణంగా బలవుతున్నామని అధికారుల ఆవేదన
- తప్పుడు సమాచారమే సస్పెన్షన్ కు కారణమా?
- గురువారం సెలవులోనే పంచాయతీ కార్యదర్శులు
- అదనపు కలెక్టర్ వద్ద కొనసాగుతూనే ఉన్న చర్చలు
- కలెక్టర్ ఏం నిర్ణయం తీసుకోనున్నారు ?

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జిల్లా పాలనాధికారి తీసుకునే నిర్ణయాలకు ముఖ్య కారకులు కిందిస్థాయి అధికారులేనని జిల్లాలోని కొందరు అధికారులు, పలు శాఖల ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. మండల స్థాయి అధికారులు ఉన్న విషయాన్ని ఉన్నట్లుగా చెప్పకుండా తప్పుడు సమాచారాన్ని ఇవ్వడం వల్లనే జిల్లాలో అధికారులు, ఉద్యోగుల సస్పెన్షన్‌లు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. నల్లగొండ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మంగళవారం మండల ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులతో ప్రత్యేక వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడారు. గడ్డి కోత యంత్రాలు కొనక పోవడం, ప్లాంటేషన్,పారిశుధ్యం, కంపోస్టు షెడ్ నిర్వహణ సరిగా లేని కారణంగా గుర్రంపోడు ఎంపీడీఓ పి.మంజులను అలాగే, అనధికారికంగా విధులకు గైర్హాజరు కావడం, మండల ప్రత్యేకాధికారి వచ్చినప్పుడు అందుబాటులో లేకపోవడం, గ్రామ పారిశుధ్యం, చెత్త సేకరణ, ప్లాంటేషన్ తదితర విషయాల పట్ల నిర్లక్ష్యంగా వహించినందుకు పెద్దవూర మండలం పులిచర్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి కె. నాగరాజు ను ఉద్యోగం నుంచి తొలగించారు. అదేవిధంగా పారిశుధ్యం క్రిమిటోరియం నిర్వహణ పట్ల నిర్లక్ష్యంగా ఉన్న దామరచర్ల మండలం వాచ్య తండా గ్రామ పంచాయతీ సెక్రెటరీ కె.స్వప్న ని సస్పెండ్ చేశారు. అయితే మండల స్థాయి అధికారులు జిల్లా కలెక్టర్‌కు తప్పుడు సమాచారం అందివ్వడం వల్లే తరచు అధికారులు, సిబ్బంది సస్పెన్షన్‌కు గురవుతున్నారని ఆవేదన చెందుతున్నారు.

వాస్తవాన్ని చెప్పకపోవడం వల్లే...

ఇదే విషయమై విధుల నుండి తొలగించబడ్డ పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ మంగళవారం మిర్యాలగూడలో సబ్ కలెక్టర్‌తో సమావేశం ఉంది. సమావేశానికి మిర్యాలగూడ వెళ్లాను. అక్కడికి వెళ్లాక సమావేశం క్యాన్సల్ అయిందని తెలిసింది. గ్రామంలో మోటార్ రిపేర్ అయి నీటి సమస్య ఉంది. విషయాన్ని డీఈకి చెబితే శాంక్షన్ చేశారు. నల్లగొండలో మోటార్ ఉంటుందని ఏఈ చెప్పారు. అది తీసుకొని వెళ్దామని నల్లగొండ కి వచ్చాను. నేను నల్లగొండకి రాగానే ఎంపీడీవో నాకు కాల్ చేశారు. ఎక్కడున్నావు అని అడిగితే నేను మోటార్ తీసుకొని



రావడానికి నల్లగొండకు వచ్చానని చెప్పాను. మళ్లీ 15 నిమిషాలకు ఎంపీడీవో ఫోన్ చేసి మండల ప్రత్యేక అధికారి వస్తున్నారు 15 నిమిషాలలో రావాలని చెప్పారు. నల్లగొండ నుండి పులిచర్లకు గంటన్నర సమయం ప్రయాణం ఉంటుంది. అదే విషయాన్ని ఎంపీడీవో కు చెప్పి ప్రత్యేక అధికారికి చెప్పమని చెప్పాను. అయితే కలెక్టర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఎంపీడీవో అసలు విషయాన్ని చెప్పకుండా నేను విధులకు గైర్హాజరైనట్లు చెప్పడంతో కలెక్టర్ ఆ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికైనా నన్ను విధుల్లోకి తీసుకోవాలి. తప్పుడు సమాచారానికి నన్ను బలి చేయవద్దు.

అదనపు కలెక్టర్‌ను కలిసిన పంచాయతీ కార్యదర్శుల యూనియన్...

అకారణంగా విధుల నుండి తొలగించిన పంచాయతీ కార్యదర్శిని, అదేవిధంగా సస్పెండ్ చేసిన పంచాయతీ కార్యదర్శిని తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా పంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం అదనపు కలెక్టర్ పూర్ణచంద్రను కలిశారు. పంచాయతీ కార్యదర్శులను విధులను తీసుకోని పక్షంలో జిల్లాలో ఉన్న 844 మంది గ్రామపంచాయతీ సెక్రెటరీలతో కలిసి మూకుమ్మడిగా సెలవుల్లోకి వెళ్లనున్నట్లు తెలిపారు. విధుల్లోకి తీసుకునే వరకు సెలవులో ఉంటామని, అవసరమైతే పెన్ డౌన్ చేస్తామని పేర్కొన్నారు.కాగా విషయంపై స్పందించిన అదనపు కలెక్టర్ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి సమస్య పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తానని పంచాయతీ కార్యదర్శులకు హామీ ఇచ్చారు. పంచాయతీ కార్యదర్శులు అంతా విధులలోకి వెళ్లాలని, బాధ్యతయుతంగా విధులను నిర్వర్తించాలని సూచించారు. అయితే పంచాయతీ కార్యదర్శులు మాత్రం గురువారం మూకుమ్మడి సెలవులతో విధులకు దూరంగా ఉన్నారు.

30న విధుల్లోకి కలెక్టర్..!

రాష్ట్రంలో డిజిటల్ కార్డులను ప్రవేశపెట్టాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ఐఏఎస్ అధికారులను బృందాలుగా ఏర్పాటు చేసి ఇప్పటికే డిజిటల్ కార్డులను అమలు చేస్తున్న మహారాష్ట్ర, రాజస్థాన్, కర్ణాటక, హర్యానా రాష్ట్రాలకు పంపించారు. అయితే సర్వేలో భాగంగా నల్లగొండ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి బుధవారం మహారాష్ట్రకు వెళ్లారు. అక్కడ డిజిటల్ కార్డులపై సర్వే నిర్వహించి 27న సాయంత్రం జిల్లాకు రానున్నారు. అయితే సోమవారమే కలెక్టర్ విధులకు హాజరయ్యే అవకాశం ఉంది. కాగా పంచాయతీ కార్యదర్శుల సస్పెన్షన్ విషయంపై ఏ నిర్ణయం తీసుకుంటారు? కలెక్టర్ వచ్చేవరకు పంచాయతీ కార్యదర్శులు విధులకు హాజరు అవుతారా? లేక మూకుమ్మడి సెలవుల్లోనే కొనసాగుతారా? జిల్లా అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర, డిపిఓ మురళి పంచాయతీ కార్యదర్శులతో జరుపుతున్న చర్చలు సఫలమవుతాయా అనేది వేచి చూడాల్సి ఉంది. అయితే ఇప్పటికే ప్రత్యేక అధికారులతో గ్రామపంచాయతీలు సతమతమవుతున్నాయి. ఒకవేళ అధికారులతో చర్చలు సఫలం కానట్లయితే సెక్రెటరీలు మూకుమ్మడిగా సెలవుల్లోకి వెళ్లే అవకాశముంది. అదే జరిగితే ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొనే పరిస్థితులు ఉంటాయి.

గాడితప్పిన విద్యారంగం

- మెస్, కాస్మొటిక్ చార్జీలు పెంచేంత వరకు పోరాటాలు
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు



నవతెలంగాణ -క్లాక్ టవర్

రాష్ట్రంలో విద్య, సంక్షేమ రంగాలు గాడితప్పాయని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగారాజు అన్నారు. హాస్టల్ విద్యార్థులకు మెస్,కాస్మొటిక్ చార్జీలు పెంచాలని, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ఎదుట పోరు దీక్షను చేపట్టారు. దీక్షను నాగరాజు, జిల్లా మాజీ అధ్యక్షులు లక్ష్మి నారాయణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గాడితప్పిన విద్యారంగం మార్పు రావాలంటే కాంగ్రెస్ రావాలని గొప్ప ఉపన్యాసాలు చేసిన ముఖ్యమంత్రి దగ్గర ఉన్న విద్యాశాఖనే సరైన మార్గంలో నడవకుంటే మిగతా శాఖల పని ఏవిధంగా వుంటుందని ప్రశ్నించారు. ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు పెరుగుతున్న ధరలకనుగుణంగా మెస్, కాస్మెటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. గురుకులాలు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు మోనూ ప్రకారం భోజనం అందించడంలేదన్నారు. జిల్లా కేంద్రంలో ఉన్న మెడికల్ కళాశాల భవనాన్ని త్వరగా పూర్తి చేయాలని , ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఉన్న మహాత్మా గాంధీ యూనివర్సిటీకి నిధులు కేటాయించి అభివృద్ధి పరచాలని అన్నారు. డిమాండ్ చేశారు. ఈ నెల 27న హైదరాబాద్ లో ఇందిరా పార్క్ ముందు జరిగే విద్యార్థి మహాగర్జనకు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కుంచం కావ్య స్పందన ఉపాధ్యక్షులు కుర్ర సైదా నాయక్, ముస్కు రవిందర్ , ,చందు , నవీన్ దామరచర్ల, వేములపల్లి మండల కార్యదర్శులు వీరన్న నాయక్,పుట్ట సంపత్ ,నవదీప్, తరుణ్, కిరణ్,మున్నా,సాయి,తదితరులు పాల్గొన్నారు.

షరత్తుల్లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ముదిరెడ్డి



నవతెలంగాణ -మాడుగులపల్లి

రైతులకు ఎలాంటి షరత్తుల్లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాలని, రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని పాములపాడు గ్రామంలో నిర్వహించిన ఆ పార్టీ గ్రామశాఖ సమావేశంలో ఆయన పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేశ్‌తో కలిసి మాట్లాడారు. దేశంలో,రాష్ట్రంలో వేగంగా రాజకీయ సమీకరణలు మారుతున్నాయన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి, రైల్వే,బీఎస్ఎన్ఎల్, ప్రభుత్వ భూములు అన్నింటిని అమ్మి ప్రయివేటు, బడా కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్తున్నాడన్నారు. దేశంలో రైతులందరికీ 18 లక్షల కోట్ల రూపాయలు రుణమాఫీ చేస్తే దేశంలో ఉన్న రైతులందరికీ రుణ విముక్తులు చేయచ్చని కానీ మోడీ 17 లక్షల కోట్ల రూపాయలు పన్ను ఎగవేత దారులకు రుణాలు మాఫీ చేశారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కొన్నింటిని మాత్రమే అమలుపరిచి మిగతా వాటికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ప్రజలందరూ ఆలోచన చేయాలన్నారు. ఇందిరమ్మ కమిటీలను వేసే ఆలోచన విరమించుకొని గ్రామంలో ఉన్న ప్రభుత్వ ,కాంట్రాక్టు , అవుట్‌సోర్సింగ్ అధికారులతో కమిటీ ఏర్పాటు చేసి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే బాధ్యత అప్పజెప్పాలని అన్నారు. అనంతరం గ్రామ శాఖ నూతన కార్యదర్శిగా చింతచెర్ల శ్రీనివాసులు ను ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్,మండల జాయింట్ సెక్రెటరీ పుల్లెంల శ్రీకర్,మహిళా సంఘం అధ్యక్షురాలు నాగమణి, సీనియర్ నాయకులు దేవి రెడ్డి అశోక్ రెడ్డి,వేములపల్లి మాజీ వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధనమ్మ,పిండి వెంకట్ రెడ్డి,చింతచర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇండ్ల స్థలాలివ్వాలి

నవతెలంగాణ-చిట్యాల

పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేశ్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో జరిగిన ఆ పార్టీ పట్టణ మహాసభలో ఆయన మాట్లాడారు. ఇండ్ల స్థలాల కోసం నిరుపేద కుటుంబానికి చెందిన అనేక మంది పేదలు ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్నా, ఇచ్చిన స్థలాలు రద్దు చేసి, తిరిగి ఇవ్వకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు.పెరుగుతున్న భూముల ధరల వల్ల పేద ప్రజలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు కొనుగోలు చేయలేని పరిస్థితి దాపురించిందన్నారు. ఇండ్లు, ఇళ్ల స్థలాల కేటాయింపు విషయంలో జాప్యం చేస్తే సీపీఐ(ఎం) మరో ఆందోళన, పోరాటాలకు సిద్ధం కానున్నట్లు తెలిపారు.అక్కెనపల్లి నాగయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు ఐతరాజు యాదయ్య, మేడి సుగుణమ్మ, జోర్రీగల వెంకన్న, ఏళ్ల మారయ్య, బండారు శంకరయ్య, వెంకట్ రెడ్డి, కవిత, చంద్రమౌళి, బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్‌కు ఇద్దరు ఎస్ఐల నియామకం

- నవతెలంగాణ ఎఫెక్ట్

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ఇటీవల నవ తెలంగాణ దినపత్రికలో "కాసుల స్టేషన్" కథనంలో మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలో మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ అతిపెద్దది కాగా ఒకే ఒక్క ఎస్సై ఉంటున్నారని ప్రచురితమైన కథనానికి జిల్లా ఎస్పీ స్పందించి మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ కు ఇద్దరు ఎస్ఐలను కేటాయించడం జరిగింది. సూర్యాపేట వన్ టౌన్ ఎస్ఐగా పనిచేస్తున్న పి.లోకేష్ కుమార్ మిర్యాలగూడ రూరల్ ఎస్సై 1గా అదేవిధంగా నల్గొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా పనిచేస్తున్న ఎన్.సందీప్ రెడ్డి మిర్యాలగూడ రూరల్ ఎస్సై 2గా నియామకమయ్యారు.

సంక్షిప్త వార్తలు

- **చిట్యాల :** మండలంలోని పెద్దకాపర్తి జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం కిషోరబాలికలకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సునీత మాట్లాడుతూ కిషోర్ బాలికలు రక్తహీనతకు గురికాకుండా పోషకాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు ,అంగన్వాడి టీచర్లు,కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.
- **పెద్దవూర :** మండలంలోని పెద్దగూడెం ఉన్నత పాఠశాలలో అనుముల ప్రాజెక్టు ఐసీడీఎస్ ఏసీడీపీఓ సువర్ణ గురువారం పోషణ్ అభియాన్ కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మండలకేంద్రం లో ర్యాలీ నిర్వహించి విద్యార్థి నులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నారాయణరెడ్డి, స్టాఫ్ నర్స్ ‍జిత,ఫార్మాసిస్టు సునీత, ఉపాధ్యాయులు అశోక్,మధుబాబు,శ్రీనివాస్ రెడ్డి,చంద్రకళ, అరుణ తదితరులు పాల్గొన్నారు.
- **నిడమనూరు :**విద్యార్థులు పరిశుభ్రతను పాటించాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ సైదాబేగం అన్నారు. గురువారం మండలంలోని ఉట్కూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల లో పోషణ అబ్యాస్ కార్యక్రమం లో భాగంగా విద్యార్థుల కు రక్త పరుక్షలు నిర్వహించి బాలికలకు ఐరన్ మాత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిరణ్ భవాని అనురాద సుజాత అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.
- **చండూరు :** కిషోర బాలికలు రక్తహీనతను నివారించుకోవడానికి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ఐసిడిఎస్ అధికారి లావణ్య, ఏసీడీపీఓ వెంకటమ్మ అన్నారు. పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పుల్లెంల గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ స్కూల్లో మహిళలకు రక్తహీనత పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ యాదమ్మ లు, అంగన్వాడి టీచర్లు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.
- **నార్కట్‌పల్లి :** ఎంజీయూ పరిధిలోని మూడు జిల్లాల్లో పది పరీక్ష కేంద్రాల్లో అక్టోబర్ 7 వరకు నిర్వహించనున్న పరీక్షలకు మొత్తం 2626 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా తొలిరోజు గురువారం 2469 మంది హాజరైనట్లు సిఓఇ ఉపేందర్ రెడ్డి తెలిపారు. నల్లగొండ పట్టణంలోని మూడు పరీక్ష కేంద్రాలను సి ఓ ఇ , అడిషనల్ కంట్రోలర్ డా.లక్ష్మీప్రభ పర్యవేక్షించారు.
- **నకిరేకల్ :** కట్టంగూర్ మాజీ సర్పంచ్ ఎరుకల జానయ్య దశదిన కార్యక్రమం గురువారం నిర్వహించారు.. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఆయన వెంట ఆ పార్టీ నాయకులు ఉన్నారు
- శ్రీ స్వయంభు కాళికామాత దేవాలయంలో శ్రీరామచంద్రుని పునర్వాసు నక్షత్రం సందర్భంగా గురువారం కాళికామాత దేవాలయంలో ఆధ్యాత్మిక మండలి, భజన మండలి ఆధ్వర్యంలో భజన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు బ్రహ్మదేవర రవిశంకర్, ప్రతినిధులు గుండా వెంకటయ్య, పీళ్ళ పాటి జానయ్య, జెర్రీ గల శ్రీనివాసులు, గజ్జల ప్రకాష్, హనుమాన్ దేవాలయ కమిటీ ప్రతినిధులు గుండా అరుణ, దోసపాటి సంధ్య, గర్రె ఝాన్సీ, బ్రహ్మదేవర శోభ, తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేశ

నవతెలంగాణ-మిర్యాలగూడ

వీరనారి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం అని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేశ్ అన్నారు.తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చిట్యాల ఐలమ్మ జయంతిని స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక , సామాజిక వర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఐలమ్మ స్ఫూర్తితో పోరాటాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు,రిటైర్డ్ సంఘం జిల్లా అధ్యక్షులు నూకల జగదీష్ చంద్ర,జిల్లా కమిటీ సభ్యులు రవినాయక్, మల్లు గౌతమ రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి,రెమడాల పరుశురాములు, వినోద్ నాయక్, సీనియర్ నాయకులు, పగిడోజు రామూర్తి, నాయకులు నాగేంద్ర ప్రసాద్, ఉన్నం వెంకటేశ్వర్లు,కోటిరెడ్డి,కోడిరెక్క మల్లయ్య, పాదురి గోవర్ధన, నాగేశ్వర్‌రావు, చౌగాని వెంకన్న, నాగరాజు, రామారావు, తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండకలెక్టరేట్

అందరికీ ధైర్యాన్ని నింపిన వీరనారి ఐలమ్మ

నల్గొండ కలెక్టరేట్ : జమీందారులను, రజకారులను ఎదిరించి బాంచన్ కాళ్ళు మొక్కుతా అనే పరిస్థితి నుండి బంధూకుని చేతబట్టి అందరికీ ధైర్యాన్ని, స్ఫూర్తిని నింపిన వీరనారిఐలమ్మను ఆదర్శంగా తీసుకొని నేటి మహిళలు ధైర్యంగా ముందుకు సాగాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర అన్నారు. ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని గురువారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ కలెక్టర్ నటరాజ్, కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్, వివిధ విభాగాల అధిపతులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర ఆధ్వర్యంలో సాగర్ రోడ్ ల గురువారం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. . ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జె. రమేష్, బిసి. సంక్షేమ సంఘం అధ్యక్షులు చక్ర హరి రామరాజు, బి.సి. సంక్షేమ సంఘం అధ్యక్షులు దుడుగు లక్ష్మీనారాయణ, రజక సంఘం అధ్యక్షులు, చిక్కుళ్ళ రాములు, అంజయ్య కొండూరు. సత్యనారాయణ, లగడారపు వెంకటేశ్వర్లు, జిల్లా బిసి అభివృద్ధి అధికారి వి.రమేష్ కార్యాలయ సిబ్బంది, వివిధ కుల సంఘాల సభ్యులు, ఇతర సంఘ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి మహిళకూ ఐలమ్మ స్ఫూర్తి : ఎమ్మెల్యే

వీరనారి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం



మర్రిగూడ

మర్రిగూడ :ప్రతి మహిళకూ వీరనారిఐలమ్మ స్ఫూర్తి అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.గురువారం మండల కేంద్రంలో ఐలమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.బడుగు బలహీన వర్గానికి చెందిన కులంలో పుట్టి నాటి నిజాం రాచరిక పాలనకు, జమీందారుల,అణచివేతకు వ్యతిరేకంగా ఆమె ఎనలేని పోరాటాలు చేశారన్నారు. ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేసినందుకుగాను కుమారులైన మాజీ ఎంపిటిసి వెంకటయ్యపేట బాలయ్య,సోదరులను ఆయన అభినందించారు.ఈ సందర్భంగా బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి,మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్, డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్నమనేని రవీందర్రావు, మర్రిగూడ మాజీ సర్పంచ్ మాస నీలిమ చంద్రశేఖర్,పగడాల లింగయ్య,మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, బిసి సంఘం నాయకులు,మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు,తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : బహుజన ఆత్మగౌరవానికి మహిళా చైతన్యానికి ప్రతికగా తెలంగాణ వీర వనిత ఐలమ్మ ఆదర్శమని ఎమ్మెల్యే నేనా వత్ బాలునాయక్ అన్నారు. గురువారం పట్టణలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల వద్ద వీరనారి ఐలమ్మవిగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి,వారి సేవలను కొనియాడారు. అనంతరం రజక సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, యూనూస్, మున్సిపల్ వైస్ చైర్మన్ రాహత్ అలీ,మాజి ఎంపీపీ జాని యాదవ్,పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు, రుక్మా రెడ్డి, హన్మంతు వెంకటేష్ గౌడ్,సిరాందాస్ కృష్ణయ్య,కౌన్సిలర్లు పున్నబోయిన సైదులు,శ్రీను, రైస్, డాక్టర్ వేణుదర్ రెడ్డి, కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ, అశోక్ గౌడ్,ముక్కురోజు రాజు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ ఐలమ్మ విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్ గౌడ్, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ ,రమావత్ తులసిరామ్, నాగవరం ప్రభాకర్ రావు ,ఇలియాస్ పటేల్, చంద్రమౌళి, జానీ బాబా, జూలూరు రమేష్ గౌడ్, లండాల లక్ష్మీకాంత్ ,తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నరసింహ, కమిషనర్ భాస్కర్ రెడ్డి ,శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్ ,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శక్రు నాయక్ ,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : నేటి యువత చిట్యాల ఐలమ్మ పోరాట స్ఫూర్తిని అలవర్చుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు అన్నారు. చిట్యాల మండల కేంద్రంలో గురువారం ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు అక్కెనపల్లి నాగయ్య, ఐతరాజు యాదయ్య, మేడి సుగుణమ్మ,రజక వృత్తిదారుల సంఘం నాయకులు రుద్రారపు పెద్దులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు ఏళ్ల మారయ్య, వెంకట్ రెడ్డి, కవిత, బండారు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం : మండలంలోని అడ్లూరు గ్రామంలో రజక సంఘం మండల నాయకుడు దొనకొండ అంజయ్య ఆధ్వర్యంలో ఐలమ్మ 129వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దొనకొండ రాములు,సత్తయ్య, బిక్షమయ్య, శ్రీను,వెంకన్న,ఆంజనేయులు,అశోక్, శంకర్, జనపటి శంకర్, రజక సంఘం మండలనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీర నారి ఐలమ్మ ఆశయాలను యువత అందిపుచ్చు కోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.బెల్లి యాదయ్య అన్నారు. గురువారం కళాశాలలో జాతీయ సేవాపథకం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతివేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఅసిస్టెంట్ ప్రొఫెసర్, ఎన్. ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ కె. హరిత, అధ్యాపకులు నాగు, శ్రీనివాస్, శ్రీనివాసాచారి, శంకర్, నర్సింహాచారి, శివశంకర్, శ్రీను, ఉపేందర్, సతీశ్ పాల్గొన్నారు.

క్లాక్ టవర్ : చర్లపల్లిలో ఐలమ్మ సంఘం ఫౌండర్ చైర్మెన్ నాగిళ్ల శంకర్ అధ్యక్షతన ఆరోరా లా కాలేజీ లో చిట్యాల ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, నక్క యాదగిరి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చండూరు : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఐలమ్మ సేవలు మరువ లేనివని సీపీఐ(ఎం) చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఐలమ్మ జయంతిని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులుకట్ట లింగస్వామి, ఆ పార్టీ సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య,వెంకటేశం, నాయకులుఈరటి వెంకన్న, హమాలీ యూనియన్ నాయకులు కావలి వెంకన్న, పుల్కరం అంజయ్య, శేఖర్, జగన్, బొమ్మర గోని లింగస్వామి, కుమార్, పుల్కరం యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



చింతపల్లి

చింతపల్లి :నిరంకుశ నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ఐలమ్మ నేటి మహిళలందరికీ స్ఫూర్తిదాయకమని మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదిగిరి రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గడియ గౌరారంలో శివమచి రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ గ్రహానికి పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివమాచి రజక సహకార సంఘంనాయకులు మాజీ సర్పంచ్ ఉజ్జిని విద్యా సాగర్ రావు , వరికుప్పల వెంకట్రాములు, మజీ ఎంపీటీసీ జక్కుల వెంకటయ్య ,ఉజ్జిని రఘు రామ రావు, అదిరాల కృష్ణయ్య ,మాజీ ఎంపీటీసీ స్వాతి గిరి, గుణమోని కొండల్ యాదవ్ ,నరేందర్ రావు ,గుణమోని సైదులు, వడ్డేమోని కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : తెలంగాణ ధిక్కార స్వరం ఐలమ్మ అని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం.ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ అరుణప్రియ పేర్కొన్నారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ వీర వనిత చిట్యాల ఐలమ్మ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అణగారిన సమాజం నుండి మహిళగా, నాటి అణచివేతలు దురహంకార పెత్తందారి పోకడలను ధిక్కరించిన ధీర వనిత ఐలమ్మ అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు డా రామకృష్ణ, అనిత, షరీఫ్, సత్యనారాయణ, శ్రీకాంత్ ,విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సూర్యాపేట
శుక్రవారం | సెప్టెంబర్ 27, 2024 | www.navatelangana.com

మండల విద్యాధికారికి సన్మానం

నవతెలంగాణ-చివ్వెంల



మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన కళారాణిని పీఆర్టీయూ మండల శాఖ అధ్వర్యంలో సన్మానం చేశారు. ఎంఈఓ కళారాణి ప్రస్తుతం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చివ్వెంల ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులుగా, మండల నోడల్ అధికారిగా భాద్యతలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు షేక్ బషీర్, ప్రధాన కార్యదర్శి పొదిల రవీందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఖలీల్ అహ్మద్, గిరి ప్రసాద్, డేగల కృష్ణ, విమలా కుమారీ, మోహన్ రెడ్డి, సైదా నాయక్, సంఘమిత్ర, షేక్ మన్సూర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అల్యూమినియం వైర్లు చోరీ

నవతెలంగాణ-కోదాడరూరల్



మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలో విద్యుత్ అల్యూమినియం వైర్లను దొంగలించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వరదల వలన కొట్టుకుపోయిన విద్యుత్ స్తంభాలను విద్యుత్ వైర్లను తిరిగి ఏర్పాటు చేయడం కోసం గ్రామానికి తీసుకువచ్చిన విద్యుత్ వైర్లను ఇద్దరు వ్యక్తులు అపహరించారు. సుమారు వాటి విలువ లక్ష రూపాయలకు పైగా ఉంటుంది అని తెలిపారు. దీంతో విద్యుత్ అధికారులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. చాకచక్యంగా వ్యవహరించి పోలీసులు మునగాల మండలం వెలదండ గ్రామానికి చెందిన వంశీని, తొగర్రాయి గ్రామానికి చెందిన నామాల వీరబాబు అను ఇద్దరినీ పట్టుబడి చేసి వారి వద్ద నుండి ఆటో అల్యూమినియం విద్యుత్ వైర్లు స్వాధీనం చేసుకున్నారు.

ప్రపంచం ఎర్రజెండా వైపు చూస్తోంది

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-నూతనకల్



శ్రీలంక ఎన్నికల్లో కమ్యూనిస్టు నేత అనుర కుమార దిసనాయకే ఘన విజయం సాధించడంతో ప్రపంచం ఎర్ర జెండా వైపు చూస్తుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని చిల్పకుంట్ల లో ఆ పార్టీ నాయకులు తొట్ల అచ్చయ్య అధ్యక్షతన నిర్వహించిన గ్రామ శాఖ మహాసభలో ఆయన మాట్లాడుతూ గత పాలకుల కాలంలో శ్రీలంక ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు అనేక సమస్యలను ఎదుర్కొని ఉన్న సమయంలో మార్క్సిస్ట్ విధానాల వైపు మొగ్గుచూపి ఘనవిజయం సాధించిందన్నారు. ప్రపంచ దేశాలలో పెట్టుబడిదారీ విధానం అధిక ప్రభావం చూపుతుందని దానికి వ్యతిరేకంగా పోరాడే శక్తి ఒక ఎర్రజెండాకే ఉన్నదన్నారు. ప్రజల పక్షాన పోరాడే ఎర్రజెండా వైపే అన్ని దేశాలు మొగ్గు చూపుతున్నాయని రానున్న కాలంలో శ్రీలంక దేశాన్ని స్ఫూర్తిగా తీసుకొని భారతదేశంతో పాటు అనేక దేశాలలో ఎర్రజెండా ఎగురుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు. దేశంలో ప్రధాని మోడీ ఎన్నికలపై తెచ్చిన జామిలీ విధానం సరికాదన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నికల పేరుతో మోడీ ప్రభుత్వం చేస్తున్న జమిలీ విధానానికి వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో మరోసారి బిజెపి అధికారంలోకి వస్తే మాజీ రాష్ట్రపతి రామం నాథ్ కోవింద్ నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీ ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని తీసుకురావడం వల్ల దేశంలో ప్రజాస్వామ్యాని కి రాజ్యాంగాని కి విరుద్ధంగా ఉంటుందని వారన్నారు. మోడీ ధరించే కోట్లు మార్చినట్టు ఎన్నికల విధానాలని రాజ్యాంగంలో ఉన్న ఆర్టికల్స్‌ను మారిస్తే కమ్యూనిస్టులు ఉద్యమాలు చేస్తారని హెచ్చరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు కావస్తున్నా అభివృద్ధి కుంటుపడిందన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలు జరగకపోతే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే గ్రామ అభివృద్ధి నిధులు నిలిచిపోతాయని దానివల్ల అభివృద్ధి పూర్తిగా కుంటుపడుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ స్వలాభం కోసం ఓడిపోతామని భయంతోనే ఎన్నికల వాయిదా వేయడం సరి కాదని గుర్తు చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఏ ఒక్క హామీ ని కూడా పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు. రెండు లక్షల రుణమాఫీ ఇంకా 60 శాతం మందికి కాలేదని, ఉచిత గ్యాస్ ,ఉచిత విద్యుత్, వంటివి ఇంకా పూర్తిస్థాయిలో అమలు కాలేదన్నారు. మండల కేంద్రం నుండి సంగెమ్ వరకు ఉన్న రోడ్డు పునర్నిర్మాణ పనులు ప్రారంభించే వరకు నిరవధిక సమ్మెను, ధర్నాలు, నిరాహార దీక్షలు చేసిన రోడ్డును సాధించుకోవాలన్నారు. రోడ్డు నిర్మాణం చేపడితే పోరాడిన వారికే ప్రాధాన్యత దక్కుతుందని అన్నారు. రానున్న సర్పంచి, ఎంపీటీసీ, ఎన్నికలలో సీపీఐ(ఎం) ఘన విజయం సాధించాలని కార్యకర్తలకు సూచించారు. ఇప్పటినుండి నిర్మాణాత్మకమైన ఆలోచనలతోటి అందరి సహకారంతోటి పార్టీ గెలుపు కోసం పనిచేస్తూ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు ,జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం , మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి ,బొజ్జ శ్రీను కందాల కృష్ణారెడ్డి, కుసు సైదులు, అల్లిపురం సంజీవరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,గజ్జల శ్రీనివాస్ రెడ్డి ,సాయి రెడ్డి, తొట్ల లింగయ్య, బత్తుల తిరుమలేష్, పంతం వెంకన్న కూసు బాలకృష్ణ ,బాణాల శివారెడ్డి ,విజయభాస్కర్ రెడ్డి ,మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలి

- సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-మోతే



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు ప్రజలు పోరాటాల సిద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు గురువారం మండల పరిధిలోని రావి పహాడ్ గ్రామంలో నిర్వహించిన పార్టీ గ్రామ శాఖ కార్యక్రమంలో ముఖ్య అతిథి పాల్గొని ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నా ఇచ్చిన వాగ్దానాలను నేటికీ అమలు చేయలేదని విమర్శించారు .100 రోజుల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తామని చెప్పినా నేటికీ అమలు చేయడంలో విఫలమ య్యారన్నారు. రెండు లక్షల రుణమాఫీ నేటికీ పూర్తి చేయలేకపోయారని ఆందోళన చేశారు .అర్హత ఉన్న రైతులు మాఫీ గాక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే ప్రజా పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పార్టీ పతాకాన్ని సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి ఎర్రబోయిన మల్సూరు ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ సాయుధ పోరాట యోధుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ముల్కూరు గోపాల్ రెడ్డి ,మండల కమిటీ సభ్యులు కిన్నెర పోతయ్య ,బూడిద లింగయ్య, భానోతుల లచ్చిరాం, బి వెంకటేశ్వర్లు , సోమగాని మల్లయ్య వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకురాలు జంపాల స్వరాజ్యం ,నాయకులు వెలుగు మధు,చేగువేరా ,కోడి లింగయ్య ,ములకలపల్లి మల్సూరు, పొడపంగి ఈదయ్య ,చాట్ల ముత్తయ్య పాల్గొన్నారు.

డిజిటల్ సభ్యత్వ నమోదులో జిల్లా ముందంజ

నవతెలంగాణ- తుంగతుర్తి

కాంగ్రెస్ పార్టీ మహిళా డిజిటల్ సభ్యత్వ నమోదులో సూర్యాపేట ముందు వరుసలో ఉందని ఆ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్ రావు అన్నారు.గురువారం మండల పరిధిలోని కొత్తగూడెం లో డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.జాతీయ మహిళా కమిటీ అధ్యక్షురాలు అల్కలాంబ, రాష్ట్ర మహిళా కమిటీ అధ్యక్షురాలు సునీతా రావు ఆదేశాల మేరకు మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు డ్రైవ్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాండవుల పద్మ , సుగుణమ్మ ,పూలమ్మ గీత పాల్గొన్నారు.

సొసైటీ పరిధిలో 830 మంది రైతులకు రుణమాఫీ

- డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు

నవతెలంగాణ-తుంగతుర్తి



తుంగతుర్తి రైతు సేవా సహకార సంఘం సొసైటీ పరిధి కింద మండలంలో 830 మంది రైతులకు ఐదు కోట్ల ఎనిమిది లక్షలు రుణమాఫీ వర్తించిందని ఉమ్మడి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు.గురువారం మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం సొసైటీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన మహాజనసభలో ఆయన మాట్లాడారు.మండలంలో ఉన్న అన్ని బ్యాంకుల కంటే అత్యధికంగా సొసైటీలో అప్పు తీసుకున్న రైతులకు అందరికీ రుణమాఫీ జరిగిందని అన్నారు.ఈ ఆరు నెలల్లో రూ.32 కోట్ల 33 లక్షల 16 వేల 326ల టర్నోవర్ సాధించినట్లు తెలిపారు. రైతులకు ఎరువులు, విత్తనాలు, డీఏపీ అందు బాటులో ఉం దన్నారు. రైతులందరికీ పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయడం పట్ల సీఎం రేవంత్‌రెడ్డికి, కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో సొసైటీ సీఈవో వందనపు వెం కటేశ్వర్లు, డైరెక్టర్లు కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, ఎలగందుల రామచంద్రు,భిక్షం రెడ్డి, మజీద్,పులుగుజ్జ యాకయ్య, పెండెం యాదగిరి, చాంప్లా నాయక్, ఈదప్ప, ఎడ్ల మల్లయ్య, రామనర్సమ్మ, పూలమ్మ సిబ్బంది యాదగిరి, ఉమేష్, మహేష్, రైతులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

మండలం లోని నిమ్మికల్‌గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ మహాసభ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దండా వెంకట్ రెడ్డి, మాట్లాడుతూ రైతు రుణమాఫీ నిధులను వెంటనే విడుదల చేయాలని , రైతు భరోసా నిధులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. అకాల వర్షంతో నష్టపోయిన రైతులకి ఎకరాకి 50 వేల రూపాయల చొప్పున ఇవ్వాలని కోరారు. అనంతరం నూతన శాఖ కార్యదర్శిగా దండా శ్రీనివాస్ రెడ్డి, రెండవ శాఖ కార్యదర్శిగా ఎడ్ల నవనీతలను ఎన్నుకున్నారు. దండ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించికీ కార్యక్రమంలో గంపల ఎల్లయ్య చక్రయ్య, మూల విజయ రెడ్డి, కనకమ్మ, గోళ్ళి బాగ్యమ్మ జరిగ్గి బిక్షమమ్మ ,కోల్లు వెంకన్న ,రెనుకంట్ల రవి పాల్గొన్నారు.

హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

- సీఐటీయూ జిల్లా నాయకులు షేక్ యాకూబ్

నవతెలంగాణ-గరిడేపల్లి



హమాలీ కార్మికులకి వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు షేక్ యాకూబ్ డిమాండ్ చేశారు. మండలంలోని గడ్డిపల్లి గ్రామంలోని రైస్ మిల్ కార్మికుల వద్ద గురువారం సర్వే చేసి వారి స్థితిగతులపై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక చట్టాలను వెంటనే రద్దు చేయాలని, కేంద్రం తీసుకొచ్చిన చట్టాలు కార్మికులకు ఉపయోగకరంగా లేవని అన్నారు. ఎంతో కాలంగా 50 కేజీల బస్తా తీసుకురావాలని కార్మిక వర్గాలు పోరాటం చేస్తున్నప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 50 కేజీల బస్తా తీసుకురావటంలో విఫలమయ్యారని అన్నారు. 100 కేజీల బస్తాలు మోస్తూ హమాలీలు 45 ఏళ్లకే వృద్ధులు అవుతున్నారని, అంగవైకల్యం చెందుతున్నారని ఎన్నో కుటుంబాలు వీధిన పాలవుతున్నాయని సంక్షేమ బోర్డు కార్మికుల సంక్షేమం కోసం ఉండాలి తప్ప పెట్టుబడిదారుల కోసం ఉండకూడదని దీన్ని రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని వెంటనే 50 కేజీల బస్తా తీసుకొచ్చి కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వమే కార్మికులకి హెల్త్ కార్డులు అందించాలని లేబర్ కార్డ్స్ కూడా కార్మిక వర్గానికి ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలీలు సుధాకర్, సత్తయ్య, రాంబాబు, వెంకటరెడ్డి, సైదా, హుస్సేన్, మల్లయ్య, వెంకన్న, శీను, వీరబాబు నారాయణ, వెంకటయ్య పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

నేరేడుచర్ల : స్వచ్ఛహే సేవ కార్యక్రమంలో భాగంగామండలంలోని ,కందులవారి గూడెం గ్రామపంచాయతీలో గురువారం మల్టీ పర్పస్ వర్కర్స్ కు హెల్త్ క్యాంపు నిర్వహించారు. బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించిన అనంతరం ,వారికి తగిన మందులు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి టి. శివకృష్ణ, పిహెచ్సి హెల్త్ అసిస్టెంట్ లు హరికృష్ణ, లీనా ,ఆశ వర్కర్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

చివ్వెంల : స్వచ్ఛ స్వభావం - స్వచ్ఛ సంస్కారం మండల ప్రజలు అందరూ అలవాటు చేసుకోవాలని ఎంపీడీవో చక్రాల సంతోష్ కుమార్ అన్నారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా చివ్వెంల గ్రామపంచాయతీలో స్వచ్ఛత బైక్ ర్యాలీ నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా వ్యాధుల నుండి దూరంగా ఉండాలని ఎంపీఓ దయాకర్ కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

హుజూర్ నగర్: హుజూర్ నగర్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలిశెట్టి నరసింహారావు మాతృమూర్తి పోలిశెట్టి రమణమ్మ(91) బుధవారం రాత్రి మృతిచెందారు. మృతిపట్ల పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు మరియు మిల్లర్ సిబ్బంది సంతాపం తెలియజేశారు. తెలిపిన వారిలో టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి శీతల రాష్ట్రపతి మాజీ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కుక్క డప్పు రామ్మోహన్ రావు తదితరులు సంతాపం ప్రకటించారు.

మునగాల: మండల విద్యాధికారిగా పిడతల వెంకటేశ్వర్లు నియామకం అయ్యారు. ఈ మేరకు గురువారం స్థానిక ఎమ్మార్వీలో బాధ్యతలు చేపట్టారు. వెంకటేశ్వర్లు మునగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు.

కోదాడ టౌన్: చిలుకూరు మండలం నూతన ఎంఈఓగా నియామకమైన మాగి గురవయ్యను కోదాడ పట్టణంలోని వారి నివాసంలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. విద్యాధికారిగా నియమించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా గౌరవ అధ్యక్షులు బొల్లికొండ కోటయ్య, బొడ్డు హుస్సేన్,చేకూరి రమేష్, దున్న వెంకటేశ్వర్లు, పిడమర్తి అంకులయ్యా, పులి నరసింహారావు, గుండె పంగు రమేష్, వెంకటరత్నం, వెంకటరమణ, సుభద్ర, ఆనంద్, రంగారావు, బాబు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: పట్టణంలోని ఎస్ఎస్పి క్యాంపు హైస్కూల్‌లో గురువారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలో పరిసరాలను పరిశుభ్రం చేసి మొక్కలను తొలగించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యాకూబ్ పాషా ఇన్స్పెక్టర్ అశోక్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి అధ్యాపకులు విద్యార్థులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

నాగారం: సీపీఐ(ఎంల్)తో ఇక నుండి సీపీఐ(ఎంల్)ప్రతిఘటన పార్టీ కలిసి పనిచేస్తుందని సీపీఐ(ఎంఎల్) ప్రతిఘటన పార్టీ ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల కార్యదర్శి ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో సీపీఐ(ఎంఎల్) పార్టీలో విభేదాల కారణంగా అనేక పార్టీలు ఏర్పడ్డాయని అన్నారు. ప్రజా సంఘాల నిర్మాణం ప్రజా ఉద్యమాలు ప్రజా కార్యక్రమాలను ఉధృతం చేసి ప్రజా సమస్యల పోరాటానికి కలిసి పని చేస్తామని తెలిపారు. పార్టీ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

గరిడేపల్లి : ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని ఎస్సై చలికంటి నరేష్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన గరిడేపల్లిలో రిటైర్డ్ ఎంఈఓ నలబోలు వెంకటరెడ్డి అందించిన భారీ కెడ్స్ ఆయన ప్రారంభించారు. రూ.20 వేల సొంత ఖర్చులతో భారీ కెడ్స్ అందించిన వెంకట్ రెడ్డిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జమిందార్ అక్బర్ అలీ పాత కోటి లింగారెడ్డి, కందుల వెంకటరెడ్డి, గుగులోతు రవి నాయక్, అక్బర్, కానిస్టేబుల్ శ్రీనివాసరావు, అత్తి రాజు సైదులు పాల్గొన్నారు.

కోదాడరూరల్: అనంతగిరి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో సుష్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతగిరి మండలంములో 2023 నుండి 2024 వరకు ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఉపాది హామీ పనులపై సామాజిక తనిఖీ బృందాలు తనిఖీ బృందాలు తనిఖి నిర్వహించి తుది నివేదిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావేదికలో సమర్పిస్తారు. ఈ కార్యక్రమానికి అధికారులు, ప్రత్యేక అధికారులు, గ్రామ పెద్దలు, ఉపాధిహామి కూలీలు, సకాలంలో హాజరై ప్రజా వేదికను విజయవంతము చేయగలరని కోరారు.

పెన్‌పహాడ్: ఆరు గ్యారంటీల అమలులో భాగంగానే రేషన్ కార్డులకు అక్టోబర్ రెండవ తారీకు నుండి దరఖాస్తులు చేసుకోవాలని మండల కాంగ్రెస్ నాయకులు నారాయణ ప్రవీణ్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేస్తుందన్నారు. అర్హులందరికీ డిజిటల్ రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం విధివిధానాలు డిజిటల్ కార్డుల విషయమై ముఖ్యమంత్రి సివిల్ సప్లై మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశం చేసి దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ ప్రతి ఒక్కరికి డిజిటల్ రేషన్ కార్డులు ప్రభుత్వం అందిస్తుందని ఆయన అన్నారు.

అంతర్జాతీయ ఫార్మాసిస్టుల దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ సూర్యాపేట రూరల్

మండల పరిధిలోని 11వ వార్డు రాయనిగూడెం గ్రామ సమీపంలో గల వికాస్ ఫార్మసీ కళాశాలలో గురువారం అంతర్జాతీయ ఫార్మసిస్టుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రొఫెసర్ జయలత వాట్లాడారు. రోగులకు చికిత్స సమయంలో పూర్తి బాధ్యతతో వ్యవహరించే వారే ఫార్మసిస్టులేనని అన్నారు. డాక్టర్ కృష్ణయ్య మాట్లాడుతూ... గతంలో కన్నా నేటి రోజుల్లో మందుల తయారీలో నాణ్యత పెరిగి ఒదని, ఫార్మసీ రంగంలో గొప్ప పరిశోధనలు వచ్చాయన్నారు.రాష్ట్ర ఫార్మసి కళాశాలల సంఘం అధ్యక్షులు డాక్టర్ కే రామదాసు మాట్లాడుతూ.. ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో దేశంలో 20 వేల ఫార్మసీ కళాశాలలో ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన పోస్టర్ ప్రజెంటేషన్ అందర్నీ ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఆడపు రమేష్, డాక్టర్ కిషోర్, డాక్టర్ నీలమ్మ, దేవులపల్లి వినయ్ కుమార్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

కామెడీ, విలన్ ఫిష్ వెంకటేష్‌ను పరామర్శించిన పాండు గౌడ్

నవతెలంగాణ-సూర్యాపేట

పలు సినిమాలలో కామెడీ విలన్‌గా పాత్రలు పోషించి ప్రేక్షకులను అలరించిన ఫిష్ వెంకటేశ్ అనారోగ్యంగా ఉండడంతో సూర్యాపేటకు చెందిన దుమారం సినిమా ప్రొడ్యూసర్, విలన్ పాత్ర ధారి ఎల్గూరి పాండుగౌడ్ పరామర్శించారు.గురువారం హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.ఫిష్ వెంకటేష్ కు రెండు కిడ్నీలు పనిచేయకపోవడంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ సందర్భంగా పాండు మాట్లాడుతూ త్వరగా కోలుకొని మళ్లీ సినీ ఇండస్ట్రీలో అడుగు పెట్టాలని ఆకాంక్షించారు.

తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిన వనిత ఐలమ్మ



చింతలపాలెం...

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-చింతలపాలెం

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం, పోరాడిన తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తి ప్రపంచానికి చాటిన తెలంగాణ వీర వనిత ఐలమ్మ అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో నిర్వహించిన ఐలమ్మ జయంతి వేడుకల్లో ఆయన మాట్లాడారు. హక్కుల సాధన కోసం రజాకార్లు, దొరలను ఎదురించిన గొప్ప ప్రజాస్వామికవాది, అత్యంత వెనుక బడిన కులంలో జన్మించిన ఐలమ్మ తన వీరోచిత పోరాటంతో తెలంగాణ బహుజన వర్గాలకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఐలమ్మ ప్రజాస్వామిక పోరాట స్ఫూర్తి ఇమిడి ఉందన్నారు. పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా, అనేక భూ పోరాటాలు, పేద ప్రజల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన ధీర వనిత, సబ్బండ వర్గాల ఆత్మ గౌరవం, మహిళా చైతన్యానికి ఆమె ప్రతీకగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సూర్యాపేట జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లే వెంకటరెడ్డి, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు మురళి, జీఎమ్పిఎస్ జిల్లా కమిటీ సభ్యులు వెంకట నారాయణ, హుజూర్నగర్ మండల కార్యదర్శి హుస్సేన్, మెల్లచెరువు మండల కార్యదర్శి సైదులు, చింతలపాలెం మండల కార్యదర్శి సుందర మౌలేస్వర రెడ్డి, గ్రామశాఖ కార్యదర్శి పుల్లయ్య, మండల నాయకులు వీరబాబు, గోవింద రెడ్డి, నారెడ్డి, భాస్కర్ రెడ్డి, భూలక్ష్మి, రామయ్య, పూర్ణచంద్రరావు, నరేంద్రబాబు, శ్రీను పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేటకలెక్టరేట్...

సూర్యాపేటకలెక్టరేట్: ఐలమ్మ 129వ జయంతిని పురస్కరించుకొని వీరనారి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలని ప్రతి ఒక్కరూ ఆమె ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ తెలిపారు.గురువారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి ఐలమ్మ 129వ జయంతి ఉత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వీరనారి ఐలమ్మ ముఖ్య భూమిక పోషించారన్నారు. మహిళా పోరాట శక్తికి ప్రతీకగా ఐలమ్మ నిలిచారన్నారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, పోరాడిన మహనీయులు, వారు చేసిన త్యాగాల వల్లనే మనం అన్ని రకాలుగా అనుభవిస్తున్నామన్నారు. .ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి డిటిడిఓ శంకర్ ఎస్సీ అభివృద్ధి అధికారి లత, టీఎన్జీవోస్ సెక్రటరీ దున్న శ్యామ్, సట్టు నాగయ్య, చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్. చాకలి ఎస్సీ సాధన సమితి జిల్లా అధ్యక్షులు బి. ఉపేందర్ ,రజక సంఘం అధ్యక్షులు గుండారపు శ్రీను, రజక సంఘం అధ్యక్షులు మాచర్ల అచ్చయ్య, రజక ఎంప్లాయిస్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ నిమ్మల శ్రీనివాస్, రజక ఎంప్లాయిస్ జిల్లా ప్రెసిడెంట్ రావులకోటయ్యతదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : తెలంగాణ ధిక్కార స్వరానికి నిలువుటద్దం,మహిళా లోకానికి స్ఫూర్తి ప్రదాత ఐలమ్మ అని ఉమ్మడి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు , కాంగ్రెస్ మండల అధ్యక్షులు గోవర్ధన్ అన్నారు. గురువారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో ఐలమ్మ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు..ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వీరేందర్,రజక సంఘం అధ్యక్షులు ఐతరాజు అంజయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు సగ్గం నరసయ్య,మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న,గ్రామ ఉపాధ్యక్షులు వీరయ్య,రజక సంఘం నాయకులు మడిపెద్ది సోమనర్సయ్యవెంకన్న, శ్రీనివాసు, కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పట్ల శంకర్,ఉప్పుల రాంబాబు యాదవ్,కొండ రాజు, మాచర్ల అనిల్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ...

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ వీర వనిత ఐలమ్మ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాజమోహన్ రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు పుల్లయ్య ,శ్రీ పాకాల గణేష్ అధ్యాపకులు మధుకర్ ,భగతసింగ్, నాగయ్య ,రాంబాబు ,ప్రవీణ్, ప్రదీప్, నాగేశ్వర్ రావు ,అనిత ,దయాకర్, సంతోష్, సోని ప్రియ పాల్గొన్నారు.

మండల కేంద్రంలో ఐలమ్మ జయంతి పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి రజక సంఘం నాయకుడు పూసపల్లి యాదగిరి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నాయకులు అక్కినపల్లి రాములు,పూసపెల్లి శ్రీనివాస్,మడిపెద్ది నవీన్,పూసపెల్లి అంజి,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : తెలంగాణ సాయుధ పోరాటానికి మార్గదర్శిగా నిలిచిన ఐలమ్మను తెలంగాణ తల్లిగా ప్రభుత్వం ప్రకటించాలని బీసీ హక్కులసాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు కొదమగుండ్ల నగేష్ అన్నారు.నేరేడుచర్ల ప్రధాన కూడలిలో చిట్యాల ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం పట్టణ అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, కొమర్రాజు వెంకట్, రాపోలు నవీన్, యల్లబోయిన సింహాద్రి, కత్తి శ్రీనివాసరెడ్డి , జిలకర రామస్వామి, బెల్లంకొండ శేఖర్ ,బీఎస్పీ నాయకులు కర్రీ సతీష్ రెడ్డి, తక్కెళ్ళ నాగార్జున , ఎడ్ల సైదులు, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం వీరనారి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ రాములు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి



తిరుమలగిరి...

ఐలమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బుచ్చిబాబు తోపాటు సీనియర్ అసిస్టెంట్ రాజు, మున్సిపల్ సభ్యులు పాల్గొన్నారు.

అర్వపల్లి: భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీరానారి ఐలమ్మ 129వ జయంతి వేడుకలను మండలంలోని కొమ్మాల గ్రామంలో నిర్వహించారు. ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బాసాని లక్ష్మయ్య. నెల్లూట్ల సతీష్. శిగ రంజిత్. బన్వరి ఉపందర్, వల్లెపు సైదులు, వల్లెపు చందు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: పట్టణంలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ కార్యాలయాల్లో, విద్యాసంస్థల్లో రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యాకోబు భాష వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ మరియు సిబ్బంది రజక సంఘం నాయకులు దుగ్గి బ్రహ్మం ఆలవాల ఉపేందర్ ఇందిరాల రాంబాబు వడ్లనపు శ్రీను అంజి నరసింహారావు పిచ్చయ్య సాయిబాబా దీప తిరపతయ్య నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కోదాడటౌన్: తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని పలువురు రజక సంఘం నాయకులు పేర్కొన్నారు. గురువారం ఐలమ్మ జయంతి సందర్భంగా పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో మున్సిపాలిటీ ఎదురుగా ఉన్న ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం పట్టణ అధ్యక్షులు సట్టు ఎల్లయ్య, కార్యదర్శి నరేందర్,సట్టు నాగేశ్వరరావు, కోటయ్య, డిఎన్ స్వామి, పెద్దారపు నాగేశ్వరరావు, పాపయ్య, రమణయ్య, బిక్షం, లింగయ్య, హనుమంతు, కిట్టయ్య, సింహాచలం, శేఖర్,రాధాకృష్ణ,ముస్తఫా, వెంకన్న పాల్గొన్నారు.

ఐలమ్మను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని పలువురు రజక సంఘం నాయకులు పేర్కొన్నారు. గురువారం ఐలమ్మ జయంతి సందర్భంగా పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో మున్సిపాలిటీ ఎదురుగా ఉన్న ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం పట్టణ అధ్యక్షులు సట్టు ఎల్లయ్య, కార్యదర్శి నరేందర్,సట్టు నాగేశ్వరరావు, కోటయ్య డిఎన్ స్వామి, పెద్దారపు నాగేశ్వరరావు, పాపయ్య, రమణయ్య బిక్షం, లింగయ్య, హనుమంతు, కిట్టయ్య, సింహాచలం, శేఖర్, రాధాకృష్ణ, ముస్తఫా, వెంకన్న పాల్గొన్నారు.

పాలకీడు : ఐలమ్మ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో ఐలమ్మ విగ్రహానికి సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. ఐలమ్మ వీరోచితమైన పోరాట స్ఫూర్తితో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ పగడాల మట్టిష్, కొండ ఎల్లయ్య, బీసీ సంఘం నాయకులు కొండా శ్రీను, బ్రహ్మచారి, రజక సంఘం నాయకులు పొదిల సైదులు, వెంకన్న, వెంకయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

3

యాదాద్రి భువనగిరి

శుక్రవారం | సెప్టెంబర్ 27, 2024 | www.navatelangana.com

కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి



నవతెలంగాణ-ఆలేరు టౌన్

కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్, నేర చట్టాలను రద్దు చేయాలని, ఐఎఫ్‌టీయు రాష్ట్ర కార్యదర్శి జనార్ధన్ అన్నారు. ఆటో అండ్ మోటారు వాహన కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, సెప్టెంబర్ 30న ఛలో హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నాను విజయవంతం చేయలని కోరుతూ మండల కేంద్రంలో గురువారం కరపత్రం విడుదల చేసి మాట్లాడారు. అసంఘటిత రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని,తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన కార్మిక డిక్లరేషన్ ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, సిద్దేశ్వరస్వామి టాటా ఏస్ డ్రైవర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు)అధ్యక్షులు ఎగ్గిడి ఉప్పలయ్య,చిమ్మి వెంకటేష్, ఒగ్గు బీరప్ప, మారగాని మధు, రాగుల నర్సింహులు, ఎగ్గిడి శ్రీకాంత్, జూకంటి సిద్దులు, చిమ్మి బాలకృష్ణ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు మాజీ జెడ్పీటీసీ శంకుస్థాపన

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



జిల్లా పరిషత్ అభివృద్ధి నధులురూ రూ.13 లక్షలతో మండలంలోని సర్వేలో గ్రామంలో సీసీ రోడ్లు, అండర్ డ్రెయినేజీ నిర్మాణానికి గురువారం మాజీ జెడ్పీటీసీ వీరమల్ల భానుమతి వెంకటేష్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షేక్ షబ్బీర్, గుత్త శేఖర్ రెడ్డి, వెల్లంకి చంద్రయ్య గౌడ్, పగిళ్ళ యాదయ్య, మాజీ సర్పంచ్ సతీష్ కుమార్, వేముల శంకర్ రెడ్డి, చిలకరాజు రాజు, సుక్క స్వామి, కట్టెల రమ్య, బాలకృష్ణ, చెర్ల మహేష్, చెరుకు నరేష్, భాజా అంజయ్య,గుండె రాజేష్, చిలక రాజువిజయ్, గాదరి శంకరయ్య, వరికుప్పల యాదయ్య, బోల్లమల్ల సత్యనారాయణ, ఎస్.కె చిన్న బాబా, కరాబర్ ఈశ్వర్, వెల్లంకి సాయి, ఎస్.కె ఎజాస్, వడ్డేపల్లి రాజు, కొలను మల్లేష్, లింగస్వామి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెండగే

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని రకాల భద్రతా చర్యలను తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండగే అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేటు కాన్ఫరెన్సు హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి నెలా రోడ్డు భద్రతా చర్యలపై జరిగిన పురోగతి సమీక్షించడం జరుగుతుందని తెలిపారు. ఎయిమ్స్ వద్ద వెహికల్ అండర్ పాస్ కొరకు డిపిఆర్ వెంటనే రూపొందించాలని, అనంతరం టెండర్ దశకు వెళ్లాలని తెలిపారు. కొండమడుగు దగ్గర అండర్ పాస్ రోడ్ శాంక్షన్ అయిందని, ఒక నెలలో పనులు ప్రారంభం కావాలని, సింగన్నగూడెం అండర్ పాస్ పనులకు టెండర్లు పిలవాలని, రద్దీ ఎక్కున ప్రాంతాలు, బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కమిటీ సమావేశంలో మెంబర్ కమ్ సెక్రటరీ, రోడ్లు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వి.బాల ప్రసాద్, అసిస్టెంట్ పోలీసు కమీషనర్ ఎం.ప్రభాకర్ రెడ్డి, ట్రాఫిక్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీసు ఎం.ప్రభాకరరెడ్డి, మోటారు వెహికిల్ ఇన్స్పెక్టర్ ఇమ్రాన్ అహ్మద్, రోడ్లు భవనాలు, పంచాయితీరాజ్ శాఖల ఇంజనీర్లు, నేషనల్ హైవే అథారిటీ, పంతంగి, గూడూరు టోల్ ప్లాజాల అధికారులు పాల్గొన్నారు.

వయోవృద్ధుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలి..

వయోవృద్ధుల సంక్షేమానికి అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే అధికారులకు సూచించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఆయన ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం పోస్టర్‌ను విడుదల చేసి మాట్లాడారు. అక్టోబర్ 1వరకు నిర్వహించే ప్రపంచ వయోవృద్ధుల వారోత్సవ కార్యక్రమాలలో వయోవృద్ధుల రక్షణ, వారి హక్కుల పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అనాధలైన వయోవృద్ధులను గుర్తించి వసతి సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగ, వయోవృద్ధుల సంక్షేమ అధికారి కే నరసింహారావు, తెలంగాణ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్స్ సభ్యులు, రిటైర్డ్ ఎంప్లాయిస్ బాలేశ్వర్, చంద్రశేఖర్, సోమన్న, రమేష్, జ్ఞానేశ్వర్, బిక్షపతి, సిడిపిఓలు శ్రీమతి శైలజ, జ్యోత్స్న, స్వరాజ్యం, రమ, సమీరా మీర్జా, మహిళా సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచ బదిరుల దినోత్సవం

నవతెలంగాణ-భువనగిరి



జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్, రెడ్ క్రాస్ సొసైటీ, వైద్య ఆరోగ్య శాఖ, మునిసిపల్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలికల ఎస్‌టి పాఠశాల భువనగిరిలో ప్రపంచ భదిరుల దినోత్సవం సందర్భంగా మరియు చట్టాలపై అవగాహనకై, స్వచ్ఛత వారోత్సవాల కార్యక్రమంను నిర్వహిం చారు. ఈ సందర్భంగా అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి. కవిత వివిధ కోర్టులు మరియు వివిధ స్థాయి నిర్వహణ గురించి, జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ బాలల హక్కులు, సంరక్షణ అంశంపై రూపొందించిన పథకం, బాల్య వివాహాలు, బాల కార్మిక నిర్మూలన, న్యాయ సహాయం, రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు, విధులు అంశాలపై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. డా. అనిల్ వినికిడి లోపం రాకుండ ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియచేసారు. జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి నాగిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి మంచి పౌరులై దేశ అభివృద్ధికి పాటుపడాలని తెలియచేసి స్వచ్ఛత వారోత్సవాలు జరుగుతున్నాయన్నారు. భువనగిరి న్యాయ వాదుల సంఘం అధ్యక్షులు బి. హరినాథ్ మాట్లాడుతూ ఏదేని న్యాయ సలహాకై న్యాయ సహాయ న్యాయవాదులను సంప్రదించవచ్చని తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ వైస్ ఛైర్మన్ దిడ్డి బాలాజీ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా ఎన్నో సంఘ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, పాఠశాలలో త్రాగు నీటి సమస్య ఉందని దీనికై ఫిల్టర్ ఏర్పాటు చేయటానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణరెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో అన్ని ప్రమాణాలను పాటిస్తున్నామని, బాలికల ఆరోగ్య సంరక్షణకై, వారి విద్యాభివృద్ధికి పాఠశాల ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రసాద్, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు ఉపేందర్, న్యాయవాది రాజిరెడ్డి, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎస్. జైపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు. తదుపరి జరిగిన స్వచ్ఛత కార్యక్రమంలో అందరూ పాల్గొని మరియు స్వచ్ఛత ప్రతిజ్ఞ చేసారు.

టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌ని సన్మానించిన మంత్రి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నివాసంలో గురువారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలుసుకోగా సన్మానించారు, పూలబొకే అందజేశారు. అనంతరం అల్పాహార విందుకు హాజరయ్యారు. ఈ అల్పాహార విందులో సారంగాపూర్ పార్లమెంటు సభ్యులు ఇమ్రాన్ మసూద్,ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర ఎమ్మెల్సీ షానవాజ్ ఖాన్,తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి,ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం,ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు రోహిన్ రెడ్డి గార్లు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ చెక్కు అందజేత

నవ తెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



గురువారం మండలంలోని వడపర్తి గ్రామానికి చెందిన చెందిన వెంకటేష్‌కి రూ.2 లక్షల 50 వేల ఎల్‌ఓసీని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వడపర్తి సర్పంచ్ ఎలిమినేటి కృష్ణ రెడ్డి, జిన్నా సత్తయ్య, బాబు రావులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శ్రమదానం

నవతెలంగాణ-రామన్నపేట



మండల కేంద్రంలోని పద్మశాలి కాలనీలో సీపీఐ(ఎం) పట్టణ శాఖ ఆధ్వర్యంలో బుధవారం శ్రమదానం నిర్వహించి గ్రామపంచాయతీ బోరు ఉన్న ప్రాంతంలో కంప చెట్లను చెత్తాచెదారాన్ని తొలగించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) పట్టణ శాఖ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, సహాయ కార్యదర్శి కందుల హనుమంతు మాట్లాడుతూ కాలనీలో ఇండ్ల మధ్య కంప చెట్లు ఇతర మొక్కలు చెత్తచెదారం నిండి ఉండడంతో దోమల ఉధృతి పెరిగిందని, పాముల సంచారం, విష జ్వరాలు ప్రబలి కాలనీ ప్రజలు ఇబ్బందుల గురవుతున్నారన్నారు. పట్టణంలో ఎక్కడ సమస్య ఉన్న సీపీఐ(ఎం) ముందుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ శాఖ కార్యదర్శి అప్పం లింగస్వామి, నాయకులు గొరిగే సోములు, గంజి అశోక్, పల్లె సత్యం, బావండ్లపల్లి సత్యం. కుందూరు వెంకటేశ్వర్లు, అప్పం సంతోష్ పాల్గొన్నారు.

'9నెలలు గడుస్తున్నా అభివృద్ధి శూన్యం'

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నా అభివృద్ధి శూన్యమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, కొలనుపాక మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ పార్టీ సభ్యుల సమావేశం నిర్వహించారు. మాజీ శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డిపై కాంగ్రెస్ సభ్యులు చేసిన ఆరోపణలను ఖండించారు. నేటికీ బీఆర్ఎస్ మొదలు చేసిన అభివృద్ధి పనులే ఉన్నాయని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు తెచ్చిన ఘనత మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డికి దక్కుతుందని తెలిపారు. బీఆర్ఎస్ నాయకుల మీద అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమని హెచ్చరిస్తూ ఖబర్దార్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బేతి రాములు, నాయకులు జెల్లి నరసింహులు, మాజీ సర్పంచ్ కోటగిరి పాండరి, దయ్యాల సంపత్, జూకంటి ఉప్పలయ్య జమాల్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

భువనగిరి కలెక్టరేట్ :భువనగిరి మండలంలోని బొల్లెపల్లి గ్రామంలో స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమంలో భాగంగా గురువారం బొల్లె పెల్లి పీహెచ్సిలో గ్రామ పంచాయతీ ఎంపీడబ్ల్యూ సిబ్బందికి హెల్త్ క్యాంప్ నిర్వహించారు. భాగంగా అవసరమైన వారికి టెస్టులు చేయడం, బీపీ, షుగర్, టెస్టు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో భువనగిరి ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీఓ దినాకర్, మెడికల్ అధికారిని డాక్టర్ యామిని శృతి, డాక్టర్ కొండ మురళీ, డాక్టర్ కాంచన, డాక్టర్ తులసి, ఇతర వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద భిక్షమయ్య గౌడ్ గురువారం కుటుంబసమేతంగా గాణగాపూర్‌లో దత్తఆత్రేయ దేవాలయాన్ని దర్శించుకున్నరు. గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ఆరోగ్యంతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు.

భువనగిరి కలెక్టరేట్ : వికలాంగుల హక్కుల జాతీయ వేదిక అక్టోబర్ 25, 26, 27 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే 4వ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను డీఆర్డీఏ పీడీ నాగిరెడ్డి, శ్రీ సంక్షేమ శాఖ పీడి నరసింహరావులు విడుదల చేసి మాట్లాడారు. నాగిరెడ్డి మాట్లాడుతూ వికలాంగులను చైతన్య పర్చడం కోసం ఎన్‌పిఆర్‌డి చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. అనంతరం ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర సహాయ కార్యదర్శి వనం ఉపేందర్ మాట్లాడారు. అనంతరం రాష్ట్ర కమిటీ సభ్యులు సురూపంగా ప్రకాష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కొత్త లలిత, మండల నాయకులు శ్రీహరిలు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన మాటూరి నాగరాజు గౌడ్(45) గురువారం ప్రమాదవశాత్తు తాడిచెట్టు పైనుండి పడడంతో తీవ్ర గాయాలైనాయి. కుటుంబ సభ్యులు ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రి తీసుకురాగా, వైద్యులు ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు.

ఆలేరుటౌన్: అఖిల భారత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి భవన్ రాజ మొహల్లా నారాయణగూడలో గురువారం బీసీ కుల సంఘాల ఐక్యత రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ఉమ్మడి నల్లగొండ వరంగల్ ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు టౌన్: తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరునే యథావిధిగా కొనసాగించాలని, సురవరం ప్రతాపరెడ్డి పేరును పెట్టవద్దని ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పసుపునూరు వీరేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆలేరు మండల కేంద్రంలో గురువారం ఆర్యవైశ్య భవన్ వద్ద ఆర్యవైశ్య సంఘం పట్టణ కమిటీ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమరజీవి పొట్టి శ్రీరాములు పేరు మీద ఉన్న తెలుగు విశ్వవిద్యాలయం ప్రభుత్వం పేరు తొలగించడం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పసుపు నూరి వీరేశం, పట్టణ అధ్యక్షుడు అయిత వెంకటేష్ ,నాయకులు సిహెచ్ ప్రకాష్ ,సముద్రల సత్యం, అంజయ్య, ఉపేందర్, ఎం అశోక్, సిహెచ్ నాగరాజ్, మంచన మల్లేశం, గార్లపాటి శ్రీనివాస్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: చెట్లు నాటి పర్యావరణ సమతుల్యతకు తోడ్పడాలని ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు రావుల సత్యనారాయణరెడ్డి అన్నారు. గురువారం ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఎన్‌సీసీ ఆధ్వర్యంలో, స్థానిక మునిసిపల్ సిబ్బంది సహకారంతో ఎన్‌సీసీ క్యాడేట్లచే పూల మొక్కలు, చెట్లు నాటారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారి దూడల వెంకటేష్ ,ఉపాధ్యాయులు పసుపులేటి నరేంద్ర స్వామి, రెడ్డిపల్లి సైదులు, పూల నాగయ్య, హేమలత, మేఘరాజు, మునిసిపల్ సిబ్బంది నర్సింహ, బాలసిద్దులు తదితరులు పాల్గొన్నారు.

మెట్ట పంటలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని జమాపురంకు, చీమలకొండూరు, వీరవెల్లి, బండ సోమవారం గ్రామాలలో ఏరువాక కేంద్రం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన శాస్త్రవేత్త అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మెట్ట పంటలను పరిశీలించారు. గురువారం మండలంలో పత్తి, కొర్ర, కంది, పెసర, మినుము, ఉలవ, వరి, కూరగాయ పంటలను కంపా నగర్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ లింగయ్య, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ రాములమ్మ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్‌లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో కురుస్తున్న వానలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యూరియా, పొటాష్ ఎరువులను అందించాలని, ప్రత్తిలో రసం పీల్చు పురుగులు, పోషక లోపాలను సవరించుకోవాలన్నారు. వరిలో ఆకు ఎండు తెగులు నివారణకు, ఎకరానికి 40 గ్రాముల స్ట్రెప్టోసైక్లిన్ ను 600 గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్ తో కలిపి పిచికారి చేయాలన్నారు. చిరుపొట్ట దశలో ఉన్న వరిలో, కాండం తొలుచు పురుగు నివారణకు, ఎకరానికి 400 గ్రాముల కార్టాప్ హైడ్రోక్లోరైడ్ను పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఏ వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ అధికారి మల్లేష్, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త కె మమత, వ్యవసాయ విస్తరణ అధికారులు లావణ్య సతీష్, సంధ్య అభ్యుదయ నాయకుడు కంచి మల్లయ్య కంచి లలిత, ముందాడి సిద్దారెడ్డి, ఏం రాములు, కే బాలరాజు, స్వామి గౌడ్‌లు పాల్గొన్నారు.

పర్యాటక కేంద్రంగా బీబీనగర్ చెరువు

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

నవతెలంగాణ-బీబీనగర్



మండల కేంద్రంలో జాతీయ రహదారికి సమీపాన ఉన్న అతిపెద్ద చెరువు అయినా బీబీనగర్ చెరువును సుందరీకరణ చేసి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరుస్తామని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. గురువారం ఇరిగేషన్ అధికారులతో కలిసి చెరువును చెరువు కట్ట మరమ్మతులను పరిశీలించి మాట్లాడారు. చెరువును ఇరిగేషన్, టూరిజం శాఖలతో కలిసి అభివృద్ధి చేపడుతామని అన్నారు. అంతకుముందు గూడూరు గ్రామంలో ఐలమ్మ జయంతి సందర్భంగా గ్రామంలో ఉన్న విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రాఘవపురం వద్ద బునాది గాని కాలంలో గుర్రపు డెక్క ఆకు తొలగించే పనులను పరిశీలించి రైతులకు సాగునీరు అందించుటకు కాలువ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే సీనా తండా వద్ద బొల్లేపల్లి కాలువను పరిశీలించారు. దీంతోపాటు బట్టుగూడ గ్రామంలో విద్యార్థులకు జరుగుతున్న మండల స్థాయి క్రీడా పోటీలను ఆయన పరిశీలించినారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు గోలి పింగళ్ రెడ్డి , పంజాల రామాంజనేయులు గౌడ్, పొట్టోళ్ళ శ్యామ్ గౌడ్, మల్లగారి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, నాయకులు గడ్డం బాల్ రెడ్డి, చెరుకు అచ్చయ్య గౌడ్, పంజాల పెంటయ్య గౌడ్, బెండ ప్రవీణ్, గూడూరు నిఖిల్ రెడ్డి పాల్గొన్నారు.

గుంతలను పూడ్చివేయాలని వినతి



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని 65వ నెంబర్ జాతీయ రహదారి నుండి వలిగొండ రోడ్డుకు వెళ్లే రోడ్డు పెద్ద పెద్ద గుంతలుగా ఏర్పడి నిత్యం ద్విచక్ర వాహనదారులు, ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారని, తక్షణమే గుంతలను పూడ్చివేయాలని కోరుతూ గురువారం చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజుకు పట్టణకేంద్రంలోని కళ్లెం పెంటారెడ్డి కాలనీ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బి.యాదయ్యలు వినతిపత్రం అందజేశారు. ఈ గుంతల్లో ద్విచక్ర వాహనదారులు పడి అనేక ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. నిత్యం ఈ రహదారి నుండి చౌటుప్పల్‌కు చుట్టుపక్కల మండలాలు, గ్రామాల నుండి ప్రజలు, విద్యార్థులు, వాహనదారులు వివిధ పనుల నిమిత్తం రోడ్డు వెంట ప్రయాణం చేస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. దినదిన అభివృద్ధి చెందుతున్న మున్సిపాలిటీలో రోడ్లు అధ్వాన్నంగా ఉండడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టడం కోసం వలిగొండ రోడ్డులోని గుంతలను తాత్కాలికంగానైనా పూడ్చివేసి ప్రమాదాలను అరికట్టాలని కోరారు.

ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండగే

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



వీరనారి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జెండగే అన్నారు. గురువారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వీరనారి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి పోరాటాలు, ఆశయాలు అందరికి తెలియాలని రాష్ట్ర ప్రభుత్వం వారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ సంఘాల ప్రతినిధులు వీరనారి చాకలి ఐలమ్మ పోరాటాలు, పోరాటం కోసం వారు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. ఈ జయంతి వేడుకలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ పి బెన్ షాలోమ్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి శోభారాణి, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి నాగి రెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి యాదయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

భువనగిరి అర్బన్: వీరనారి ఐలమ్మ జయంతి సందర్భంగా గురువారం భువనగిరి పురపాలక సంఘ కార్యాలయంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మెన్ మాట్లాడుతూ ఐలమ్మ పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమనిన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కోటి ఉమెన్స్ కళాశాలకు చాకలి ఐలమ్మ పేరును నామకరణం చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామంజులారెడ్డి ,అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: వీరనారి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకమని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పల వెంకటేష్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం శ్రీ వెంకటేశ్వర రజక సహకార సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ 129వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్ఐ జగన్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ చిలక రాజు లక్ష్మయ్య హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘ జిల్లా నాయకులు ఉప్పల ఆంజనేయులు, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితిరాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పల నాగరాజు, ఏపూరి వెంకటేష్, గ్రామ కార్యదర్శి పగిళ్ల శ్రీనివాస్, కుమ్మర హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు చిలువేరు అంజయ్య సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, వివేకానంద మాజీ అధ్యక్షులు రసాల యాదయ్య, కాంగ్రెస్ నాయకులు రహీం షరీఫ్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తెలంగాణ బిక్షం, వివిధ పార్టీల నాయకులు కొండ శ్రీకాంత్, సూరపెల్లి శివాజీ, అందె యాదయ్య, చిలివేరు బుగ్గ రాములు, గోల్కారి యాదగిరి, పాశం కృష్ణ, ఏర్పుల సుదర్శన్, రమేష్ నాయక్, పాలకూర సతీష్, చంద్రకాంత్, రేవనపల్లి గోపాల్, బద్దుల యాదగిరి పాల్గొన్నారు.

ఆలేరు టౌన్: ఐలమ్మ పోరాట స్ఫూర్తితో జమిలీ ఎన్నికలను వ్యతిరేకించాలని సీపీఐ(ఎం) ఆలేరు మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ దూపటి వెంకటేష్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడారు. ఈ కార్య క్రమంలో మండల కార్యదర్శివర్గ సభ్యులు సూదగాని సత్య రాజయ్య, జూకంటి పౌలు, పిక్క గణేష్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బొమ్మ కంటి లక్ష్మి నారాయణ, చౌడబోయిన యాదగిరి పాల్గొన్నారు.

అలాగే.. మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఐలమ్మ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ,పట్టణ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే.. పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు పాస్ కంటి శ్రీనివాస్, కౌన్సిలర్ బెతి రాములు, ఆడెపు బాలస్వామి,గుజ్జ అశోక్, రాచర్ల నరసింహులు, భోగ సంతోష్, రాజేష్ పాల్గొన్నారు.

అలాగే.. రజక సంఘము ఆధ్వర్యంలో ఐలమ్మ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘము అధ్యక్షుడు తునికి దశరథ, ముదిగొండ శ్రీకాంత్, ఆలేటి అనిల్, ఆలేటి మైసయ్య, గోపరాజు సత్యనారాయణ, ఆలేటి పాండు, వడ్డెమాను నరేందర్, ఆలేటి రవి పాల్గొన్నారు.

భూదాన్ పోచంపల్లి: భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల ఆత్మ గౌరవం కోసం వీరోచితంగా పోరాడిన రజక జాతి ముద్దుబిడ్డ ఐలమ్మ అని మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి అన్నారు. ఐలమ్మ జయంతి వేడుకలు మున్సిపల్ పట్టణ కేంద్రంలోని రజక సంఘం అధ్యక్షులు చేరాల చిన్న నరసింహ ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్ బాత్కాలింగస్వామి,కౌన్సిలర్ దేవరాయ కుమార్, గౌరవ సలహాదారులు ఇబ్రహీంపట్నం రమేష్, చేరాల బుచ్చయ్య, గొరుకంటి నరసింహ, ఉపాధ్యక్షుడు సైదుగాని లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి చేరాల లింగస్వామి, ఆదర్శ కళానీయుల కళానిలయం అధ్యక్షులు చేరాల ప్రకాష్, రజక సంఘం సహ కార్యదర్శి రామ చర్ల సందయ్య, కోశాధికారి గోరుకంటి బాలయ్య, డైరెక్టర్లు బండిరాల మల్లయ్య, చేరాల అశోక్, నలగంటి చిన్న మల్లేష్, చేరాల నవీన్, నలగంటి ప్రకాష్, ఇబ్రహీంపట్నం శేఖర్, రామ చర్ల పాండు, గోరుకంటి నవీన్, చేరాల విక్రమ్ పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట రూరల్: ఐలమ్మ జయంతి సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి చైర్మెన్ గుత్త సుఖేందర్ రెడ్డితో కలసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వీరనారి ఐలమ్మ చిత్రపటానికి తెలంగాణ అసెంబ్లీ కార్యాలయంలో పూలమాల వేసి నివాళులు అర్పించారు. గడీలపై గళమెత్తి భూ పోరాటానికి నాంది పలికిన ఐలమ్మ బహుజన ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలుస్తారని బీర్ల ఐలయ్య స్మరించుకున్నారు.

మండలంలోని మాసాయిపేటలో గురువారం, శ్రీ లక్ష్మీ నరసింహ రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గజం మహిపాల్, ఉపాధ్యక్షుడు గజం యాదగిరి, కార్యవర్గ సభ్యులు, పెద్దలు, యూత్ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మోత్కూర్: మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో ఐలమ్మ మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ జయంతిని పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రుగౌడ్, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు గుర్రం లక్ష్మీ నరసింహారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పెలంపూడి వెంకటేశ్వర్లు,అవిశెట్టి అవిలిమల్లు, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లిపెద్ది మల్లారెడ్డి, అన్నెపు నర్సింహ, పల్లపు సమ్మయ్య, మెంట నాగేష్, ఉయ్యాల అంజయ్య, బత్తిని గోపాల్, దుర్గయ్య పాల్గొన్నారు.

భువనగిరి: ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు మనమందరం నడవాలని మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఐలమ్మ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామానుజులు నాయకులు ఈరపాక నరసింహ పాల్గొన్నారు. అలాగే.. పట్టణ కాంగ్రెస్ నాయకులు చల్లగురుగుల రఘుబాబు ఆధ్వర్యంలో గురువారం ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

చౌటుప్పల్: పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ఐలమ్మ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బండమీది మల్లేశ్, కొయ్యడ సైదులుగౌడ్, మున్సిపల్ అధికారులు భరత్‌గౌడ్, శ్రీకాంత్, ఆర్పీలు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

4

నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి

శుక్రవారం | సెప్టెంబర్ 27, 2024 | www.navatelangana.com

సీపీఐ(ఎం) గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్



మండలం లోని నిమ్మికల్‌గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ మహాసభ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దండా వెంకట్ రెడ్డి, మాట్లాడుతూ రైతు రుణమాఫీ నిధులను వెంటనే విడుదల చేయాలని , రైతు భరోసా నిధులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. అకాల వర్షంతో నష్టపోయిన రైతులకి ఎకరాకి 50 వేల రూపాయల చొప్పున ఇవ్వాలని కోరారు. అనంతరం నూతన శాఖ కార్యదర్శిగా దండా శ్రీనివాస్ రెడ్డి, రెండవ శాఖ కార్యదర్శిగా ఎడ్ల నవనీతలను ఎన్నుకున్నారు. దండ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించికీ కార్యక్రమంలో గంపల ఎల్లయ్య చక్రయ్య, మూల విజయ రెడ్డి, కనకమ్మ, గోళ్ళి బాగ్యమ్మ జరిగ్గి బిక్షవమ్మ ,కోల్లు వెంకన్న ,రెనుకంట్ల రవి ,తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సంఖ్యను తగ్గించొద్దు

బీబీనగర్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సర్దుబాటుకు సంబంధించిన జీవో 25ను వెంటనే విరమించుకోవాలని, ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల సంఖ్య తగ్గిస్తే విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నాగేష్ అన్నారు. గురువారం ఈ మేరకు స్థానిక డిప్యూటీ తహసీల్దార్ భగత్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. జీవో 25 ప్రకారం పదిమంది పిల్లలు ఉంటే ఒకే ఉపాధ్యాయుడు పనిచేయాలని, పది నుండి 60 మంది పిల్లలు ఉంటే ఇద్దరు ఉపాధ్యాయులు, 90 నుండి 120 మంది ఉంటే నలుగురు ఉపాధ్యాయులు, 120 నుండి 150 మంది ఉంటే ఐదుగురు ఉపాధ్యాయులు పనిచేయాలని ప్రభుత్వ జీవోను తీసుకువచ్చిందని, ఈ జీవో ప్రకారం పిల్లలు నష్టపోయే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎండి మున్నా, ప్రధాన కార్యదర్శి కడం కిరణ్, మాజీ ఉపసర్పంచ్ శెట్టి నరేష్ యాదవ్, నరేష్ నాయక్, బానోత్ స్వామి నాయక్, ములుగరం మల్లేష్, గుంటిమిది శివ, తదితరులు ఉన్నారు.

బడి ముందు ఇలా.. బడికి వెళ్లేదెలా..?

- **పాఠశాల ముందు చెరువును తలపిస్తున్న వర్షం నీరు**

నవతెలంగాణ-పెన్ పహాడ్



మండల పరిధిలోని పొట్లపహాడ్ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల ముందు గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో వర్షం నీరు నిలిచి చెరువును తలపిస్తోంది. వరద రావడంతో మెయిన్ గేట్ ముందు నీరు నిలవడంతో పాఠశాలలోకి వెళ్లటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు బుధవారం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎప్పుడు వర్షం వచ్చినా ఇదే పరిస్థితి నెలకొంటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే అధికారులు ఎన్నో చర్యలు చేపడుతూ దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, నిలువ నీరు ఉండకుండా చూడాలని అవగాహన కల్పిస్తూ.. చిన్న చిన్న వయసున్న విద్యార్థులు చదువుతున్న పాఠశాల ముందే ఈ విధంగా నీరు నిలుస్తున్నా చర్యలు తీసుకోవడం లేదు. అయితే గతంలో పాఠశాలలో ఉన్న చెట్లపై నుండి సన్న పచ్చ పురుగులు విద్యార్థులపై పడి పెద్దగా బెందులు, దద్దర్లు వచ్చాయని, గ్రామములో విపరీతమైన కుక్కల బెడదతో పాఠశాలలోకి కుక్కలు వచ్చి విద్యార్థిని కొద్ది రోజుల వ్యవధిలో కరిచాయని, పాఠశాల చుట్టూ మురుగునీరు చేరడంతో దుర్వాసన వస్తుందని పారిశుద్ధ్య లోపంతో దోమలు వ్యాపించి అంటువ్యాధులు సోకే అవకాశం ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కార్యదర్శికి చెప్తే నిధులు లేవన్నారు: రేణుకాదేవి (ప్రధానోపాధ్యాయురాలు)

నేను మూడు రోజులుగా సెలవుల్లో ఉన్నాను. పాఠశాల ముందు నీరు ఆగిన విషయం ఫోన్ ద్వారా తెలుసుకొని కార్యదర్శికి తెలుపగా తమ వద్ద నిధులు లేవని, పాఠశాల నిధులతో బాగు చేపించుకోవాలని అన్నారు.

ఎప్పుడు వర్షం వచ్చినా ఇంతే: రామినేని ఆనంద్(గ్రామస్తుడు)

ఎప్పుడు వర్షం వచ్చినా బడి ముందు నీరు చేరి చెరువులా మారుతుంది. బడికి వెళ్ళాలంటే విద్యార్థులు, ఉపాధ్యాయులు చాలా ఇబ్బంది పడుతున్నారు. అధికారులు చర్యలు తీసుకుని ఈ విధంగా నీరు ఆగకుండా చూసుకోవాలి.

అధికారులు పాఠశాలను సందర్శించాలి: ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పుట్టల శ్రావణ్

అధికారులు పాఠశాలను సందర్శించి నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పుట్టల శ్రవణ్ విజ్ఞప్తి చేశారు. పాఠశాలలో ప్రశాంతమైన వాతావరణం ఏర్పడే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

ప్రారంభానికి నోచుకోని
గురుకుల పాఠశాల భవనం

- **నిర్మాణం పూర్తయి ఏండ్లు గడుస్తున్నా పట్టించుకోని ప్రజా ప్రతినిధులు, అధికారులు**
- **ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు**

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



నన్నెందుకు ఇంత నిర్లక్ష్యానికి గురిచేస్తున్నారు.. జర నా వైపు చూడండి సార్లు.. నా సేవలను వాడుకోండి.. అంటూ మూడేళ్ల కిందట నిర్మాణం పూర్తి చేసుకొని ప్రారంభోత్సవానికి నోచుకోని సర్వేలు గురుకుల పాఠశాల నూతన భవనం వేడుకుంటోంది. మండలంలోని సర్వేలు గురుకుల పాఠశాల అంటే తెలియని వారు ఉండరు. ఈ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఎంతో మంది ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్, డాక్టర్లు, ఇంజనీర్లు అనేక హోదాల్లో ఉండి ప్రజలకు, ప్రభుత్వానికి తమ సేవలు అందిస్తున్న సంగతి తెలిసిందే. ఎంతోమంది ప్రయోజకులను తీర్చిదిద్దిన ఈ పాఠశాలలో ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు ఇబ్బందులు పడొద్దనే సదుద్దేశంతో పూర్వ విద్యార్థులు చొరవ తీసుకొని నూతన పాఠశాల భవన నిర్మాణ సముదాయానికి నిధులు మంజూరు చేయించారు. 2017లో టిఆర్ఎస్ ప్రభుత్వం సర్వేలు గురుకుల పాఠశాల నూతన భవన నిర్మాణం కోసం రూ.18.61కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో పాఠశాల నూతన భవన నిర్మాణం చేపట్టేందుకు అప్పటి ప్రభుత్వ విద్యా శాఖ మంత్రి కడియం శ్రీహరి విద్యుత్ శాఖ మంత్రిగా ఉన్న గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్లతో కలిసి నూతన గురుకుల పాఠశాల భవన నిర్మాణానికి 2017 జూలై 17న శంకుస్థాపన చేశారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి భవన నిర్మాణం పూర్తి చేసి విద్యార్థులకు పూర్తి వసతుల కల్పిస్తామని ఆ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మంత్రులు హామీ ఇచ్చారు. భవన నిర్మాణం పూర్తయి రెండు సంవత్సరాలు గడిచినా ప్రారంభోత్సవానికి నోచుకోవడం లేదు. కొన్ని నెలల కిందట ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గురుకుల పాఠశాలను నూతన పాఠశాల భవనాన్ని సందర్శించారు. తొందర్లోనే నూతన భవనాన్ని ప్రారంభిస్తామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన భవనాన్ని ఎందుకు ప్రారంభించాలి అనుకుంటున్నారో ఏమో తెలియదు కానీ సర్వేలు గురుకుల పాఠశాల నూతన భవనం మాత్రం ప్రారంభోత్సవానికి నోచుకోవడం లేదు. విద్యార్థులు మాత్రం రేకులతో నిర్మించిన పాత ఇరుకు గదుల్లోనే విద్యా బోధన చేస్తూ ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, పూర్వ విద్యార్థులు జోక్యం చేసుకొని నూతనంగా నిర్మించిన పాఠశాల నూతన భవన నిర్మాణ సముదాయాన్ని ప్రారంభించి వినియోగంలోకి తీసుకురావాలని విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేయాలి

నవతెలంగాణ-మునగాల



మండల పరిధిలోని కొక్కిరేణి ఎల్ 30-31జయ భారత్ ఎత్తిపోతల పథకంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు నిర్వహించాలని కొక్కిరేణి లిఫ్ట్ చైర్మన్ మేదర మెట్ల వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం హుజూర్‌నగర్‌లో ట్రాన్స్‌కో డిఇ ఇ వెంకట కృష్ణకు రైతులతో కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లిఫ్టులో ట్రాన్స్ ఫార్మర్లు కండిషన్‌లో లేకపోవటం కరెంట్ సమస్య తీవ్రంగా వుం దన్నారు. దీంతో వేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి దాపురించిందన్నారు. తక్షణమే మ రమ్మతులు నిర్వహించి ఎం.బి స్విచ్ కేబుల్ వేసి పంటలను కాపాడాలని కోరారు. స్పందించిన డిఇ వెంటనే మరమ్మతులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మేదర మెట్ల వెంకటేశ్వరరావు,రైతు సం ఘం రాష్ట్ర నాయకులు పల్లె వెంక టరెడ్డి,మాజీ సర్పంచ్ రావులపెం ట వెంకన్న, మాజీ ఉపసర్పంచ్ రావులపెంట బ్రహ్మం,రైతులు నం దిగామ సైదులు, వట్టేపు సైదులు, పోస బోయిన హుస్సేన్ రైతులు పాల్గొన్నారు.

పంట దిగుబడికి సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



నవతెలంగాణ-ఆలేరు టౌన్

పంట దిగుబడికి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఎడిఎ పద్మావతి అన్నారు. ఆలేరు మండలంలోని బహదూర్పేట, మంతపురి గ్రామాల లోని పలువురి రైతుల క్షేత్రాలను వ్యవసాయ శాఖ ఆలేరు ఏడిఏ డి పద్మావతి, ఏవో శ్రీనివాస్, ఏఈవోలు శాలిని, శివ కుమార్ రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భనలో ఏడిఏ పద్మావతి మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు పత్తి పంటలో నీరు నిలవడం వలన ఆకులు, పూత కాత రాలిందని పేర్కొన్నారు. అధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పొలంలో నిలబడిన నీటిని తీసివేయాలని సూచించారు. నివారణకు పలు రకాల మందులకు పిచికారి చేయాలని సూచించారు. కాండం తొలుచు పురుగు నివారణకు కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 2 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. ఈ సందర్భనలో ఏఈఓలు శాలిని,శివకుమార్, రైతులు లక్ష్మి,మంజుల, రాజశేఖర్ క్రాంతి, కవిత, సిద్ధమ్మ, మల్లయ్య, రాములు పాల్గొన్నారు.

కార్యదర్శుల సస్పెన్షన్ పట్ల నిరసన

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

నల్గొండ జిల్లా పరిధిలో గుర్రంపోడు ఎంపీడీవో ఆఫీస్‌లో పెద్దాపూర్, పులిచెర్ల పంచాయతీ కార్యదర్శులు మంజుల, నాగరాజు, దామరచర్ల మండలంలో వాద్య తండా జూనియర్ పంచాయతీ అధికారి స్వప్నలను అకారణంగా కలెక్టర్ సస్పెండ్ చేశారని ఆరోపిస్తూ భువనగిరి ఎంపీడీవో కార్యాలయం ముందు పంచాయతీ కార్యదర్శులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం భువనగిరి ఎంపీడీవో శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. నిరసన వ్యక్తం చేసిన వారిలో పంచాయతీ కార్యదర్శులు అనిల్ కుమార్, శ్రీనివాస్, కుమార్, కిష్టయ్య, పరమేష్, నర్సింగ్ రావు, మహేందర్, ఆనంద్‌రావులు ఉన్నారు.

సొసైటీ పరిధిలో 830 మంది రైతులకు రుణమాఫీ

- **డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు**

నవతెలంగాణ-తుంగతుర్తి



తుంగతుర్తి రైతు సేవా సహకార సంఘం సొసైటీ పరిధి కింద మండలంలో 830 మంది రైతులకు ఐదు కోట్ల ఎనిమిది లక్షలు రుణమాఫీ వర్తించిందని ఉమ్మడి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు.గురువారం మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం సొసైటీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన మహాజనసభలో ఆయన మాట్లాడారు.మండలంలో ఉన్న అన్ని బ్యాంకుల కంటే అత్యధికంగా సొసైటీలో అప్పు తీసుకున్న రైతులకు అందరికీ రుణమాఫీ జరిగిందని అన్నారు.ఈ ఆరు నెలల్లో రూ.32 కోట్ల 33 లక్షల 16 వేల 326ల టర్నోవర్ సాధించినట్లు తెలిపారు. రైతులకు ఎరువులు,విత్తనాలు,డీఏపీ అందుబాటులో ఉందన్నారు. రైతులందరికీ పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో సొసైటీ సీఈవో వందనపు వెంకటేశ్వర్లు,డైరెక్టర్లు కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, ఎలగందుల రామచంద్రు,భిక్షం రెడ్డి,మజీద్,పులుగుజ్జ యాకయ్య పెండెం యాదగిరి, చాంప్లా నాయక్,ఈదప్ప, ఎడ్ల మల్లయ్య రామనర్సమ్మ పూలమ్మ, సిబ్బంది యాదగిరి, ఉమేష్, మహేష్, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క జార్జిరెడ్డి



నవ తెలంగాణ- సూర్యాపేట కలెక్టరేట్

విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క జార్జిరెడ్డి అని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ అన్నారు.గురువారం ఆ సంఘం50 వసంతాల స్వర్ణోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 60ఫీట్ల రోడ్డు నుండి కొత్త బస్టాండ్ మీదుగా మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పీడీఎస్‌యూ 50 యేండ్ల ఉద్యమ ప్రస్థానంలో ఎందరో విద్యార్థి రత్నాలైన జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్,శ్రీపాద శ్రీహరి,కోలాశంకర్,రంగవల్లి, చేరాలు, రమణయ్య, సాంబయ్య,వీరారెడ్డి, రియాజ్ లు తమ వేడి నెత్తురు ను ధార పోశారని గుర్తు చేశారు. ఈ నెల 30నఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో జరిగ్గే స్వర్ణోత్సవ సభలోవిద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం పూర్వ జిల్లా నాయకులు పిడమర్తి లింగయ్య జిల్లా నాయకులు విజయ్, వినయ్, రాజు, మహిత, లత, రేణుక, మోహన్, శంకర్,రవి తదితరులు పాల్గొన్నారు.

డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను వెంటనే ఆమోదించాలి

- **సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య**



నవతెలంగాణ-డిండి

నల్లగొండ జిల్లాలోని క్షామా పీడిత, ఫ్లోరైడ్ ప్రాంతాలైన దేవరకొండ మునుగోడు నియోజక వర్గాలకు సాగునీరు అందించే డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను వెంటనే ఆమోదించి సాగునీరు అందించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని టి గౌరారం సీపీఐ(ఎం)గ్రామ 6వ మహాసభ నల్ల చిన్న వెంకటయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిండిఎత్తిపోతల పథకం కింద దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలకు సాగునీరందించేందుకు సింగరాజుపల్లి, గొట్టిముక్కుల, చింతపల్లి, లక్ష్మణాపురం, శివన్నగూడెం రిజర్వాయర్లను నిర్మిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం డీపీఆర్‌ను ఆమోదించకపోవడం ,27 కిలోమీటర్ల కాలువని తవ్వే పనులకు సంబంధించిన పర్యావరణ అనుమతుల కోసం లేఖలు రాయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం డీపీఆర్‌ను ఆమోదింపజేసి అధికనిధులు కేటాయించి ప్రాజెక్టు పనులను పూర్తిచేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నల్లా వెంకటయ్య.ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేశం.పార్టీ గ్రామ నాయకులు కూర పార్వతమ్మ. నల్లా లక్ష్మణ్. ఏ నరసింహ. మంజుల.శ్రీనివాస్ నరసింహ. భారతమ్మ, రాములు, అరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల రాజ్యం రావాలి

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు ప్రభావతి**



నల్లగొండ: పేద ప్రజల రాజ్యం రావాలి, దోపిడీ పోవాలని, పేద ప్రజల శ్రమ ద్వారానే సంపద ఉత్పత్తి అవుతుందని శ్రమించిన పేదలకు ఫలితం లేదని దోపిడిదారులే బాగుపడుతున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి అన్నారు. కనగల్లు మండల కేంద్రంలో కనగల్లు సీపీఐ(ఎం) గ్రామ శాఖ మహాసభ నిర్వహించారు. ఇటీవల అమరులైన అమరవీరులకు వేముల నాగయ్యకి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకృతి సంపద వనరులు, భూములు, ఘనులు పెట్టుబడిదారులు, దోపిడిదారులు కారు చౌకగా దోచుకుని ప్రభుత్వాలకు నష్టం కలిగిస్తున్నారన్నారు. కనీసం ఉండడానికి ఇల్లు దున్నడానికి భూమి లేని నిరుపేద ప్రజలు ఎంతోమంది ఉన్నారన్నారు. ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు కానుగు లింగస్వామి, ఎండి అక్రమ్, ఎండి సుల్తానా, రాంబాబు, కంబాలపల్లి శ్రీరాములు, మాధవి, సాయమ్మ లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

11వ వార్డు సమస్యలను పరిష్కరించాలి



- **సీసీ రోడ్లను ఏర్పాటు చేయాలి**
- **జిల్లా కమిటీ సభ్యులు పుచ్చకాయల నర్సిరెడ్డి**

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

విలీన ప్రాంతమైన 11వ వార్డు అభివృద్ధికి కేటాయించిన నిధులతో వెంటనే పనులు ప్రారంభించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పుచ్చకాయల నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం కతాలగూడెంలో ఆ పార్టీ 11వ వార్డు శాఖ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2013లో గ్రామపంచాయతీ గా ఉన్న మామిల్లగూడెం ప్రాంతాన్ని పట్టణంలో కలిపి పట్టణ వాసులుగా ప్రకటించి ఉన్న ఉపాధి హామీని తొలగించారు తప్ప అభివృద్ధికి చర్యలు చేపట్టలేదన్నారు. రాజీవ్ గృహకల్ప నుండి కతాల గూడెం వరకు రోడ్డు గుంతల మాయమై ఉన్నదని దానికి వెంటనే డబుల్ సీసీ రోడ్డు, డ్రైయినేజీ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. అర్బన్ కాలనీ గ్రౌండ్ కు ప్రహరీ గోడ నిర్మించి వాకింగ్ ట్రాకర్, ఓపెన్ జిమ్, క్రీడా సామాగ్రి ఏర్పాటు చేయాలని పిహెచ్‌సి సబ్ సెంటర్ కు డాక్టర్, అవసరమైన సిబ్బందిని నియమించాలని కోరారు. ఖాతాల గూడెం శ్మశాన వాటికకు ప్రహరీ గోడ, వాటరు, బాత్రూములు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. అంతకుముందు ఆ పార్టీ అఖిలభారత కార్యదర్శి సీతారాం ఏచూరి, సీనియర్ నాయకులు పెన్నా అనంతరామ శర్మ, రాసమల్ల రామచంద్రం, బజ్జూరి నరసింహ, మాజీ సర్పంచ్ పనస కాశమ్మ లకు నివాళులర్పించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. 11వ వార్డు శాఖ కార్యదర్శిగా పనస చంద్రయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, పట్టణ కమిటీ సభ్యురాలు దండెంపల్లి సరోజ, శాఖ కార్యదర్శి పనస చంద్రయ్య , వార్డు శాఖ సభ్యులు దండెంపల్లి యాదయ్య, పల్లె నగేష్ దండెంపల్లి మారయ్య, పెరిక కృష్ణ, రామకృష్ణారెడ్డి, జానమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

27న హైదరాబాద్‌లో విద్యార్థి మహాగర్జన

నవతెలంగాణ-సూర్యాపేట



విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఈ నెల 27 న తలపెట్టిన విద్యార్థి మహాగర్జన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు దనియాకుల శ్రీకాంత్ వర్మ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఎస్వీ డిగ్రీ కళాశాల లో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాలు మారిన విద్యార్థుల గోడు పాలకులకు పట్టట్లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బలహీన వర్గాల విద్యార్థులకు ఇవ్వాల్సిన 8 వేల కోట్ల రూపాయల స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయన్నారు. మెస్, కాస్మోటిక్ చార్జిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని హైదరాబాదులో జరిగే విద్యార్థి మహాగర్జన ధర్నా కు వేలాది గా విద్యార్థులు తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బానోత్ వినోద్ కుమార్, ఉపాధ్యక్షుడు అక్కినేపల్లి వినయ్, శ్రవణ్, మనోజ్, దినేష్ ,వీరబాబు, గాయత్రి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల : ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నేడు హైదరాబాదులో జరిగే విద్యార్థి మహా గర్జన సభను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి బానోత్ వినోద్ కుమార్ కోరారు. మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగా సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్న రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రిని నియమించకపోవడంతో విద్యారంగంలో అనేక సమస్యలు పేరుకపోతున్నాయన్నారు. ఈ కార్యక్రమలో నాయకులు శ్రీను, యశ్వంత్, నవీన్ మనోహర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

త్రిబుల్ ఆర్ అలైన్‌మెంట్‌ను మార్చాలి

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరు బాలరాజు గౌడ్**

నవతెలంగాణ-వలిగొండ రూరల్



త్రిబుల్ ఆర్ అలైన్మెంట్‌ను ప్రభుత్వం వెంటనే మార్చాలని, త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్పుకోసం జరుగుతున్న పోరాటంలో రైతులందరూ ఐక్యంగా పోరాడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని వర్కట్ పల్లి గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ 18వ మహాసభకు హాజరై మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు చిన్న, సన్నకారు రైతులను పొట్టగొట్టే త్రిబుల్ ఆర్ అలైన్మెంట్‌ను మారుస్తామని హామీలు ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మారుస్తూ రైతులను మోసం చేస్తున్నాయని ప్రభుత్వాలు వెంటనే మార్చాలని డిమాండ్ చేశారు. అనంతరం సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామిలు మాట్లాడుతూ వర్కట్ పల్లి నేలపట్ల గ్రామాల మధ్యన అసంపూర్తిగా ఉన్న ఒక కిలోమీటర్ బిటి రోడ్డు వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభకు గూడూరు బుచ్చిరెడ్డి అధ్యక్షత వహించగా మహాసభలో పిఎస్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్ పాల్గొని మాట్లాడారు. శాఖ కార్యదర్శి మెట్టు రవీందర్ రెడ్డి, నాయకులు చేగూరి నరసింహ,మాడుగుల వెంకటేశం, ఆకుల మరయ్య,రొండి మల్లేశం, గోగు కిష్టయ్య,కళ్లెం విజయలక్ష్మి,చేగురి రాములు,మెట్టు లక్ష్మమ్మ సిర్పంగి స్వప్న, మాడుగుల లచ్చయ్య పాల్గొన్నారు.

ఐలమ్మ పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి ఐలమ్మ పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని రజక సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు చిక్కుల రాములు, అధ్యక్షులు ఆమంచి అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి దామెర వేణు అన్నారు.గురువారం నల్లగొండలోని సాగర్ రోడ్ లో ఐలమ్మ విగ్రహం దగ్గర 129 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటమంతా వెట్టి చాకిరికి వ్యతిరేకంగా, దున్నేవాడికే భూమి కావాలనే డిమాండ్ తో పోరాటం సాగిందని అన్నారు. రజక అభివృద్ధి ఫెడరేషన్ కు చైర్మన్ ని నియమించి రజకుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి దూదిగామ సత్తయ్య, నాయకులు నలపరాజు సైదులు, ఎలిజాల సత్తయ్య, రెడ్డిపల్లి సాగర్, చిలుకరాజు వెంకన్న, అయితరాజు సైదులు, కొండమీది వెంకన్న, చెరుకు పెద్దలు,వాడపల్లి యాదగిరి, జంజీరాల శేఖర్,దామనూరి శ్రీనివాస్, పగిళ్ల వెంకన్న, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కేతపల్లి : ఉద్యమకారులు తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని సీపీఐ(ఎం), కాంగ్రెస్ నాయకులు కొనియా డారు. గురువారం మండల కేంద్ర లో సీపీఐ(ఎం), కాంగ్రెస్ నాయకులు ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ జిల్లా కార్యదర్శి కోట పుల్లయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జటంగి వెంకటనరసయ్య, మాజీ సర్పంచ్ ప్రభావతి, లూర్దు మారయ్య,చందా రామ్మూర్తి ,మధుబాషిణి ఆంధ్రయ్య , భద్రాద్రి, లక్ష్మయ్య పాల్గొన్నారు .



కట్టంగూర్ : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి ఐలమ్మ జయంతి వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో, స్థానిక సెంటర్లో రజక సంఘం ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీవో చింతమల్ల చలపతి, ఏపీఓ రామ్మోహన్, సీనియర్ అసిస్టెంట్ సులోచన, సిబ్బంది ఉన్నారు. రజక సంఘం నాయకులు రెడ్డిపల్లి సాగర్, చెరుకు యాదగిరి, చెరుకు సైదులు,రజక రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు చెరుకు శ్రీనివాస్, రెడ్డిపల్లి మనోహర్, రెడ్డిపల్లి వీరస్వామి, చెరుకు లక్ష్మయ్య, నాగరాజు శంకర్ ,భాస్కర్ పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకమని మాజీ ఎంపీపీ ఆర్వపల్లి సరిత నరసింహులు అన్నారు. గురువారం మండల రజక సంఘం ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తా సెంటర్ వద్ద ఏర్పాటు చేసినచాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకల్లో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్ర మంలో రజక సంఘం అధ్యక్షులు భూతరాజు సైదులు, గౌరవ అధ్యక్షులు భూతరాజు సత్తయ్య స్వామి, సైదులు, లింగం, శ్రీను, ఆంజనేయులు, వెంకటయ్య, నాగరాజు, యాదమ్మ, శివయ్య, నాగరాజు, చంద్రయ్య ,సాయమ్మ తదితర రజకులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

నల్లగొండ, సూర్యాపేట యాదాద్రిభువనగిరి

శుక్రవారం | సెప్టెంబర్ 27, 2024 | www.navatelangana.com

ఉచిత కంటి వైద్య శిబిరాన్ని జయప్రదం చేయండి

- కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంకతి సత్యం



నవతెలంగాణ-నిడమనూరు

నేడు మండలం లోని బొక్కామంతుల పాడు గ్రామంలో జరగనున్న ఉచిత కంటి వైద్య శిబిరన్ని ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంకతి సత్యం పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రం లో ఆయన విలేకరుల తో మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర నాయకులు యడవల్లి రంగశాయి రెడ్డి ఆధ్వర్యంలో పుట్టా ప్రభాకర్ రెడ్డి జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి శాసన సభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి ,ఎంపీ కుందూరు రఘు వీర్‌రెడ్డి హాజరు అవుతున్నారని తెలిపారు. కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ శిబిరం లో పాల్గొని ఉచితంగా అందించే వైద్య సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

శ్రీలంక విజయం ఒక గుణపాఠం

నవతెలంగాణ- కేతపల్లి



కమ్యూనిజానికి కాలం చెల్లిందన్న పెట్టుబడి దారి, కార్పొరేట్ ,మతోన్మాద శక్తులకు శ్రీలంక విజయం ఒక గుణపాఠం అవుతుందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్నవెంకులు అన్నారు. గురువారం మండలంలోని గుడివాడ గ్రామంలో ఆపార్టీ గ్రామ శాఖ మహాసభ గోలి ఎల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులం, మతంతో రాజకీయాలు నడవవన్నారు. పేదల కష్టాలు ఉన్నంతకాలం ఎర్రజెండా ఉంటుందన్నారు. ఎర్రజెండా నీడలో కష్టజీవుల రాజ్యం తప్పకుండా వస్తుందన్నారు . అనంతరం నూతన కార్యదర్శిగా మద్దికుంట్ల జానకి రాములు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు లకపాక రాజు గ్రామ సీనియర్ సభ్యులు పాల్గొన్నారు.

సమాజ హితానికి అవసరమయ్యే వార్తలకే సముచిత స్థానం ఇవ్వాలి

- జిల్లా అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర
- సైబర్ క్రైమ్ బాధితులు ఎక్కువగా ఉన్నత విద్యా వంతులే
- డిప్యూటీ ఎస్పీ సైబర్ క్రైమ్ డిప్యూటీ ఎస్పీ టి. లక్ష్మీనారాయణ

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

సంచలన వార్తలకు ప్రాధాన్యం ఇవ్వకుండా సమాజానికి అవసరమయ్యే వార్తలకు సముచిత స్థానం కల్పిస్తే సమాజంలో మార్పుకు మనం నాంది కావచ్చుని నల్లగొండ జిల్లా అదనపు పాలనాధికారి పూర్ణ చంద్ర అన్నారు. గురువారం అంబేద్కర్ భవన్ లో జర్నలిస్టులకు ఏర్పాటు చేసిన వార్త లాప్ - వర్క్ షాప్‌లో ఆయన మాట్లాడారు. నేడు మారుతున్న పరిస్థితులకనుగుణంగా ఎప్పటికప్పుడు మనల్ని మనం నవీకరించుకుంటూ , సమాజంలో 4వ స్తంభం గా మీడియా తన పాత్రను సమర్థవంతంగా నిర్వహిస్తే సమాజంలో మంచి మార్పును చూడవచ్చన్నారు. పిఐబి లాంటి కేంద్ర ప్రభుత్వ కార్యాలయం నేడు మన మధ్యకు వచ్చి జిల్లా స్థాయిలో వర్క్ షాప్‌లను నిర్వహిస్తోందని, ఇందుకు పిఐబి బృందాన్ని అభినందిస్తున్నామన్నారు.



అనంతరం సైబర్ క్రైమ్ డిప్యూటీ ఎస్పీ మాట్లాడుతూ ఇంతకు ముందు నేరాలలో బాధితులు, నేరస్థులు ఉండేవారు కానీ ప్రస్తుతం సైబర్ క్రైమ్ లో నేరస్థులు ఎక్కడో ఉండి మనకు చేయాల్సిన నష్టం చేస్తూనే ఉంటారన్నారు. రాష్ట్రంలో ప్రతీ రోజూ సుమారు రూ.5-6 కోట్ల మధ్య సైబర్ మోసాల వల్ల నష్టపోతున్నారని తెలిపారు. సైబర్ క్రైమ్ బాధితులు ఎక్కువగా ఉన్నత విద్యా వంతులే, 90 శాతం కి పైగా ఉన్నారని పేర్కొన్నారు. సైబర్ నేరాల పై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత పాత్రికేయుల మిత్రులదనే ఉందన్నారు. .పిఐబి డిప్యూటీ డైరెక్టర్ డా.మానస్ కృష్ణకాంత్ మాట్లాడుతూ కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆధీనంలోని పత్రికా సమాచార కార్యాలయం ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా పని చేస్తోందన్నారు. వర్క్ షాప్ కి వక్తగా హాజరైన దిలీప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు నైతిక విలువలు పాటిస్తూ, కచ్చితమైన వార్తలను సేకరించి ప్రజలకు మరిన్ని మంచి వార్తలు అందేలా చూడాలన్నారు.డాక్ సైంటిస్ట్ జగదీప్ బాబు మాట్లాడుతూ డిజిటల్ యుగంలో మనం కేవలం వార్తలే కాకుండా మనం వాడే మొబైల్ ఫోన్లు తరచూ అప్‌డేట్ చేస్తూ ఉండాలన్నారు.పోషణ మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ గురించి నల్లగొండ జిల్లా ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి కోటేశ్వర రావు వివరించారు. పిఐబి పనితీరు గురించి పిఐబి అధికారులు గాయత్రి, శివచరణ్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో పిఐబి అధికారులు, సిబ్బంది, సిబిసి సిబ్బంది, డిపిఆర్ఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పేదింటి బిడ్డకు డాక్టరేట్ పట్టా



నవతెలంగాణ-శాలిగౌరారం

మండలంలోని వల్లాల గ్రామానికి చెందిన పేదింటి బిడ్డ గుండ్లపల్లి సుధాకర్ ఉస్మానియా యూనివర్సిటీ జియాలజీ విభాగం నుంచి పీహెచ్‌డీ పూర్తి చేసి డాక్టరేట్ పొందాడు. పేదరికాన్ని జయించి డాక్టరేట్ పొందడం పట్ల గ్రామస్తులు బంధుమిత్రులు, ఆయన సన్నిహితులు అభినందించారు. స్టడీస్ ఆఫ్ ది గ్రౌండ్ వాటర్ క్వాలిటీ ఆఫ్ ది కట్టంగూర్ , సబ్బేషన్ నల్గొండ డిస్ట్రిక్ట్ తెలంగాణ స్టేట్ ఇండియా అనే అంశంపై డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ హెచ్ఓడి జియాలజీ ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో పరిశోధన చేశారు. ప్రస్తుతం సుధాకర్ నల్లగొండ జిల్లాలోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ గా పని చేస్తున్నారు. సుధాకర్ డాక్టరెట్ సాధించడం పట్ల యూనివర్సిటీ రిజిస్టర్ అల్వాల రవి ,ఓ ఎస్ డి అంజిరెడ్డి ,ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రేమ్ సాగర్ ,హెచ్ఓడి డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ మద్దిలేటి ,డాక్టర్ మచ్చేందర్, డాక్టర్ అంజనేయులు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

యువతతోనే సమాజ మార్పు సాధ్యం

- ఎమ్మెల్యే నేనా వత్ బాలు నాయక్

నవతెలంగాణ-దేవరకొండ

యువతతోనే సమాజ మార్పు సాధ్యమని ఎమ్మెల్యే నేనా వత్ బాలు నాయక్ అన్నారు. గురువారం స్థానిక ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 10వ గ్రాడ్యుయేషన్ డే, బంగారు పథకాల ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తమ ప్రభుత్వం యువతను ప్రోత్సహించేందుకు త్వరలో క్రీడల అభివృద్ధి కోసం చర్యలు చేపడతామన్నారు. కళాశాలకు కావలసిన అన్ని వసతి సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తామన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నల్లగాసు జాను యాదవ్ ,మాజీ జడ్పిటిసి మారుపాకుల అరుణ సురేష్ గౌడ్, పిఎసిఎస్ చైర్మెన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. కె.పృథు, సిరాజ్ ఖాన్, శిరం దాసు కృష్ణయ్య, కుర్ర రామ్ సింగ్, కిన్నెర హరికృష్ణ, గోల్డ్ మెడల్ దాతలు,



సిపిడిసి సభ్యులు, అల్యుని సభ్యులు, ఎంకేఆర్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్స్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్స్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, తదితరులు పాల్గొన్నారు.

రైతులను నిండా ముంచిన వరదలు

- వరదలకు కొట్టుకుపోయిన పంటలు.. అందని సాయం
- సాగర్ కాలువకు పడిన గండిని పూడ్చడంలో తీవ్ర అలసత్వంతో అపారనష్టం
- విద్యుత్ కోతలతో కుదేలవుతున్న రైతులు
- దారుణంగా మారిన కౌలు రైతు పరిస్థితి





నవతెలంగాణ-కోదాడరూరల్

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదలకు పంట పొలాలు కొట్టుకుపోవడం, పొలాల్లో ఇసుకమేటలు ఏర్పడడం, మరోవైపు సాగర్ నీరు అందక, విద్యుత్ కోతలతో రైతులకు కోలుకోలేని నష్టాన్ని మిగిల్చాయి. వరదలకు పంట పొలాల్లోని మోటర్లు సైతం కొట్టుకుని పోయినాయి. బోర్లు బావులు బురద చేరి పూడిపోయిన పరిస్థితి దాపురించింది. ఆగస్టు 31న కురిసిన భారీ వర్షాలకు కోదాడ నియోజకవర్గంలో వేలాది ఎకరాల్లో పంట నష్టం జరిగిన విషయం తెలిసిందే.. దీంతోపాటు నడిగూడెం మండలం కాగితపు రామచంద్రాపురం పరిధిలో సాగర కాలువకు ఈనెల 1న పడిన గండిని యుద్ధ ప్రాతిపదికన పూడ్చక పోవడంతో అన్నదాతలకు మరింత నష్టం జరిగింది. సాగర్ నీరు పంట పొలాలకు అందక వందల ఎకరాలు ఎండిపోయినాయి. విద్యుత్ కోతలతో బోర్ల కింద, బావుల కింద ఉన్న పంటలనన్న కాపాడుకుందాం అనుకున్న కాపాడుకోలేని పరిస్థితి దాపురించింది. ఒకటో తేదీన గండి పడితే 14 వరకు మరమ్మతు చేయకపోవడంతో పాటు ఇప్పుడు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి నీరు వదిలినప్పటికీ జరగాల్సిన నష్టం జరిగిందని కనీసం పెట్టిన పెట్టుబడి కూడా రాదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీ వర్షాలకు జరిగిన పంట నష్టాన్ని అధికారులు సర్వే నిర్వహించారు. కోదాడ 1151.13, అనంతగిరిలో 1186.07, చిలుకూరులో 905.01, మోతెలో 1045.87, మునగాలలో 611.12 నడిగూడెంలో 201 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు సర్వేలు నిర్వహించినప్పటికీ ఎప్పుడు అందజేస్తారో ఇప్పటివరక రైతులకు సమాచారం లేదు. అయితే ప్రభుత్వం ఇప్పటివరకు ఎండిన పంటలకు నష్టపరిహారంపై స్పందించకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు.

సాగర్ కాలువకు పడిన గండిని పూడ్చడంలో అధికారుల అలసత్వం..

నియోజకవర్గంలో కాగిత రామచంద్రపురం సమీపంలో సాగర్ కాలువకు పడిన గండిని పూడ్చడంలో అధికారులు అలసత్వం వహించడంతో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి స్వయంగా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. వర్షాల వల్ల నష్టపోయింది తక్కువైతే సాగర్ కాలువ నుండి సాగునీరు అందక కోదాడ నియోజకవర్గంలో దాదాపు 40వేల ఎకరాల్లో పంటలు ఎండిపోయే దశకు చేరుకున్నాయి. జాగ్రత్తలు ముందుగా తీసుకున్నట్లయితే పంట నష్టం జరగక పోయేదని రైతులు వాపోతున్నారు.

దారుణంగా తయారైన కౌలు రైతు పరిస్థితి : కౌలు సంఘం రాష్ట్ర కార్యదర్శి అన్నేం పాపిరెడ్డి

కౌలు రైతన్న పరిస్థితి వరదల వలన దారుణంగా తయారైంది. సొంతంగా పెట్టుబడి పెట్టి కంటి ముందరనే పంటలు కొట్టుకొని పోవడంతో భూస్వాములకు కౌలు ఏ విధంగా చెల్లించాలి అని కౌలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు కూడా కౌలు రైతులను పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం నుండి వచ్చిన ఏ సాయమైనా భూస్వాములకు అందుతుంది కానీ కౌలు చేసుకునే రైతులకు ఏమీ అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి కౌలు రైతులకు న్యాయం చేయాల్సిందిగా కోరారు.



ప్రతి రైతుకు పంట నష్టపరిహారం అందించాలి: కత్తి వెంకటేశ్వరరావు (కోదాడ రైతు)



వరదల వలన కొట్టుకుపోయిన పంటలకు, సాగర్ నీరు రాక ఎండిపోయిన పంటలకు ప్రతి ఒక్క రైతుకు పంట నష్టపరిహారం అందించాలి. అధికారులు సాగర్ కాలువకు పడిన గండిని యుద్ధ ప్రాతిపదికన పూడ్చి ఉంటే ఈ పరిస్థితి దాపురించేది కాదు అని తెలిపారు.

ప్రయివేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి :డీవైఎఫ్ఐ

నవతెలంగాణ-చండూరు



ఫీజుల పేరు తోటి విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులు పెడుతున్న ప్రయివేటు పాఠశాలలయాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కట్ట లింగస్వామి డిమాండ్ చేశారు. గురువారం మున్సిపల్ కేంద్రంలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక ఎంఈఓ ఆఫీసులో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల ర్యాంకుల కోసం, తమ వ్యాపారాల కోసం సెలవు దినాలలో కూడా తరగతులు నిర్వహిస్తున్నారని, దీంతో విద్యార్థులు మానసిక ఒత్తిళ్లకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు పరీక్షలు నిర్వహించే సమయంలో ఫీజులు కట్టలేదని విద్యార్థులను తరగతి గదుల బయట నిల్చోపెట్టి విద్యార్థుల తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురిచేసి బలవంతపు ఫీజు వసూళ్లకు పాఠశాలల యాజమాన్యాలు పాల్పడుతున్నాయన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు ప్రేమ్ సాగర్, సీఐటీయూ నాయకులు ధనుంజయ గౌడ్, వెంకటేష్ పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు పేరును యథావిధిగా కొనసాగించాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమరజీవి పొట్టి శ్రీరాములు పేరున ఉన్న తెలుగు విశ్వవిద్యాలానికి ఆ పేరును యథావిధిగా కొనసాగించాలని నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య నాయకులు డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయ పేరును మార్పు చేయవద్దని కోరుతూ జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆర్యవైశ్య నాయకులు మాట్లాడరు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఊరి లక్ష్మణ్, నూతన అధ్యక్షులు తేలుకుంట్ల చంద్రశేఖర్, దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ్మా, తిరునగరు భార్గవ్ మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, పానుగంటి మల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి యామ దయాకర్, కోశాధికారి సముద్రాల వెంకటేశ్వర్లు, లక్ష్మిశెట్టి శ్రీనివాస్, జిల్లా యాదగిరి, జిల్లా పొలిటికల్ కమిటీ చైర్మన్, పందిరి గీతారమేష్ , జిల్లా మహిళా అధ్యక్షురాలు, యామ కవితదయాకర్ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఏజెన్సీలు రద్దుచేయాలని .. 28న కలెక్టరేట్ వద్ద ధర్నా,30న చలో హైదరాబాద్

నవతెలంగాణ-క్లాక్‌టవర్

కాంట్రాక్ట్ ఏజెన్సీలను రద్దుచేసి ప్రభుత్వమే నేరుగా జీతాలు చెల్లించాలని సెప్టెంబర్ 28న కలెక్టరేట్ ఎదుట 30న హైదరాబాద్ లేబర్ కమిషనరేట్ ఎదుట జరిగే ధర్నాలు జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలో వివిధ రంగాల కాంట్రాక్ట్ కార్మికుల సర్వే నిర్వహించారు. ఎఫ్‌సీఐ కాంట్రాక్ట్ క్యాజువల్ కార్మికులకు ధర్నా కరపత్రాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు గత 20 సంవత్సరాలకు పైగా వివిధ శాఖలలో అతి తక్కువ వేతనాలతో, తీవ్రమైన పని భారంతో చాకిరీ చేస్తున్నారన్నారు. ప్రతినెల వేతనాలు సక్రమంగా చెల్లించడం లేదని, పని ఒత్తిడి ,ఆర్థిక భారం, అధికారుల వేధింపులు తదితర సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ధర్నాల్లో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూజిల్లా కమిటీ సభ్యులు పల్లె నగేష్, ఎఫ్ సి ఐ కాంట్రాక్ట్ క్యాజువల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మాంద్ర శ్రీనివాస్, రాజు ,వెంకన్న ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

27నుండి భగత్ సింగ్ జయంతి ఉత్సవాలు

నవతెలంగాణ -మునుగోడు

ఈనెల 27 నుంచి పది రోజులపాటు డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్న భగత్‌సింగ్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కట్ట లింగస్వామి కోరారు . గురువారం మండల కేంద్రంలో జయంతి ఉత్సవాల కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు. అన్ని గ్రామాల్లో, మండల కేంద్రాల్లో శ్రమదానం, రక్తదానం, సేవా కార్యక్రమాలు , వ్యాసరచన పోటీలతోపాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి యాసరాని వంశీకృష్ణ, ప్రేమ్ సాగర్, మురళి, జి యశ్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు హలో విద్యార్థి.. చలో విద్యార్థి మహా గర్జన

నవతెలంగాణ-మిర్యాలగూడ

27 న జరిగే హలో విద్యార్థి.. చలో విద్యార్థి మహా గర్జన జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ కోరారు. గురువారం ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ విడుదల చేసి మాట్లాడారు. విద్యారంగా సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఇందిరా పార్క్ వద్ద జరిగే మహా గర్జనకు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సైదా నాయక్ లక్ష్మణ్ వెంకటేష్ రమేష్ జగన్ వీరన్న నితిన్,ప్రీతం,పవన్, సోహను,రిషి, సాయి కృష్ణ,మోహన్,ధనుష్,సాయి మనోహర్, సాయి నితిన్ పాల్గొన్నారు.

దేవరకొండ : విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని నేడు ఇందిరా పార్క్ వద్ద జరిగే హలో విద్యార్థి చలో మహా గర్జన కు విద్యార్థులు తరలి రావాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రమావత్ లక్ష్మణ్ నాయక్, బుడిగా వెంకటేష్ పిలుపునిచ్చారు. గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో మహా గర్జన పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో వాణిశ్రీ,జ్యోతి,అనూష, అమృత, మంజుల, హాసిని పాల్గొన్నారు.

తహసీల్దార్‌గా మహ్మద్ సాదత్

నవతెలంగాణ- వేములపల్లి



మండల తహసీల్దార్‌గా మహ్మద్ సాదత్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. మిర్యాలగూడ ఆర్డీవో కార్యాలయంలో డీఏఓగా పనిచేస్తూ బదిలీపై మండలానికి తహసీల్దార్‌గా వచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని భూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. రెవెన్యూ సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

శాలిగౌరారం ఎంఈఓగా సైదులు

నవతెలంగాణ-శాలిగౌరారం

మండలం నోడల్ ఆఫీసర్‌గా ఉన్న పెర్కకొండారాం ప్రధానోపాధ్యాయులు మందుల సైదులు గురువారం మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాలు, అభినందనలు తెలియజేశారు.

చండూరు ఎంఈఓగా సుధాకర్ రెడ్డి

చండూర్ : చండూర్ ఎంఈఓ గా బోడంగిపర్తి హై స్కూల్ హెడ్మాస్టర్ ఊటుకూరి సుధాకర్ రెడ్డి ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల విద్యాభివృద్ధి దిశగా తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. ఆయన్ను కొండాపురం ప్రధానోపాధ్యాయులు భూతం ముత్యాలు, ఉపాధ్యాయులు ఎ. భద్రయ్య సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో చండూర్ మండల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ నకిరేకల్ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-నకిరేకల్

టీఎస్ యుటిఎఫ్ నకిరేకల్ శాఖ మండల మహాసభ గురువారం స్థానిక ఆ సంఘం ప్రాంతీయ కార్యాలయంలో జరిగింది .ఈ మహాసభలో మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల శాఖ అధ్యక్షులుగా టి.నర్సింహమూర్తి, ప్రధాన కార్యదర్శిగా కుర్మిళ్ళ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాస్, ఏ సైదమ్మ, కోశాధికారి ఈ. హరికృష్ణ, కుటుంబ సంక్షేమ నిధి కన్వీనర్ ఎం మల్లేష్, మహిళా కన్వీనర్ వై. సునీత లను ఎన్నుకున్నారు.ఈ ఎన్నికకు పరిశీలకులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్ రెడ్డి వ్యవహరించారు.ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ విద్యారంగ పరిరక్షణ కొరకు, ఉపాధ్యాయుల సమస్యల కొరకు, హక్కుల కొరకు తమ వంతుగా బాధ్యతలు నిర్వహిస్తామని తెలిపారు.

బైకును ఢీ కొట్టిన కారు.. ఒకరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

బైకును కారు ఢీకొట్టడంతో ఒకరికి తీవ్ర గాయాలైన ఘటన బుధవారం రాత్రి మండల పరిధిలోని గుమ్మడవల్లి గ్రామ సమీపాన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన బోడ బలరాము కొండమల్లేపల్లి పట్టణంలోని ఓ కిరాణా దుకాణంలో గుమస్తాగా పని చేస్తూ బుధవారం రాత్రి పని ముగించుకొని తన బైక్ పై ఇంటికి వెళ్తున్న సమయంలో గుమ్మడవెల్లి గ్రామ సమీపం వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న కారు రాంగ్‌రూట్లో వెళ్తున్న బైకును ఢీ కొట్టింది. దీంతో బైకుపై ఉన్న బలరాంకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే క్షతగాత్రుని దేవరకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం బలరాంను హైదరాబాద్ తరలించారు. ఈ ప్రమాదంపై ఎస్ఐ రామ్మూర్తిని వివరణ వివరణ అడగ్గా యాక్సిడెంట్ జరిగింది వాస్తవమేనని బాధితులు ఎవరు ఫిర్యాదు చేయలేదని ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఎన్నికల ప్రచారంలో ... అంజన్ కుమార్

నవతెలంగాణ-నకిరేకల్

దేశ రాజధాని ఢిల్లీ యూనివర్సిటీ లో ఈ నెల28 న జరగబోయే విద్యార్థి ఎన్నికల్లో జాతీయ అధ్యక్షుడు వరుణ్ చౌదరి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యడవెల్లి వెంకటస్వామి పిలుపు మేరకు ఢిల్లీ పరిధి లోని పలు కళాశాలలో నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి అంజన్ యాదవ్ పాల్గొన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ భావజాలాన్ని వ్యాప్తి చేయవాలిసిన అవసరాన్ని విద్యార్థులకు వివరిస్తూ,కేంద్ర సర్కారు పాలనలో నిర్వీర్యమవుతున్న విద్యావ్యవస్థ ను తీరును బలంగా చాటి చెబుతూ విద్యార్థుల మద్దతు కూడగడుతున్నట్లు ఆయన తెలిపారు.

సంక్షిప్త వార్తలు

పెన్‌పహాడ్: మండల పరిధిలో లింగాల గ్రామంలోని ఆరోగ్య ఉపకేంద్రంలో ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం హెల్త్ సూపర్వైజర్ బి సైదులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నసీమా ఆశాలు సుజాత, కనకమ్మ తదితరులు పాల్గొన్నారు.

అలాగే.. మండలంలోని యల్లప్పకుంట తండాలో కమ్యూనిటీ హెల్త్ ప్రొవైడర్ ధరావత్ రవీందర్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ మొక్కను నాటి మొక్కల ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సుజాత, ఆశా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి:నల్గొండలో సస్పెండ్ అయిన కార్యదర్శులకు సంఘీభావంగా గురువారం మండల ఎంపీడీవో కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. నిరసన తెలియజేసిన వారిలో ఎంపీడీవో పవన్ కుమార్ టెక్నికల్ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు కార్యదర్శి సిబ్బంది పాల్గొన్నారు.

తిరుమలగిరి : మండలంలో గురువారం డెమోక్రాటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే సభ్యత్వ నమోదులో భాగంగా జెడ్పీహెచ్ఎస్, ప్రైమరీ స్కూల్స్ తిరుమలగిరి, తొండ, గుండేపురి, తాటిపాముల, జలాలపురం పాఠశాలల్లో సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ సందర్భంగా డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ దశరథ రామారావు మాట్లాడారు. అనంతరం ఎంఈఓ ఐ.శాంతయ్య, మండల నోడల్ అధికారి దామేర .శ్రీనివాస్, కంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అశోక్‌రెడ్డి, అశోక్‌లను కలిసి విద్యారంగ సమస్యల పరిష్కారానికి తమ వంతు సహకారమందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఆనంద భాస్కర్ ,జిల్లా ప్రధానకార్యదర్శి బివి రావు, మండల బాధ్యులు తందు ప్రభాకర్, నాకిరీకాంతి. వెంకన్న, జి. వెంకటేశ్వర్లు, గుడిపాటి.నరేష్, అంతయ్య పాల్గొన్నారు.

చండూరు:మండలంలోని శిర్దపల్లి మాజీ సర్పంచ్ మారెడ్డి శ్రీదేవి నరసింహారెడ్డికి గురువారం మాతృవియోగం జరిగింది. తల్లి పోల చంద్రమ్మ (61) అరోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. పలువురు నేతలు ఆమె మృతదేహనిన సందర్శించి నివాళులర్పించారు. సంతాపం తెలిపిన వారిలో మాజీ ఎంపీటీసీ పోలా గీత వెంకటరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పల్లె లింగయ్య, వెంకట్రెడ్డి, రెడ్డి, అంజిరెడ్డి ఉన్నారు.

బొమ్మలరామరం : నిరాధారణకు గురైన వృద్ధ తల్లిదండ్రులకు బాసటగా ఈశ్వర్ ఫౌండేషను నిలుస్తుందని ఫౌండేషన్ అధ్యక్షులు కూకుట్ల ఈశ్వర్‌యాదవ్ అన్నారు. గురువారం మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో వృద్ధ తల్లిదండ్రులకు వైద్య ఖర్చుల నిమిత్తం ఒక్కొక్క కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మల్లేశ్, ఉపాధ్యక్షులు మన్నెం నరేందర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సునీత, మాజీ సర్పంచ్ తిరుమల కవిత, యువజన అధ్యక్షుడు దేశెట్టి చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వలిగొండరూరల్ : చౌటుప్పల్ ప్రాంత దివీస్ ల్యాబరేటరీ వారు పేద విద్యార్థుల పట్ల చేస్తున్న సేవలు అభినందనీయమని మాజీ సర్పంచ్ గూడూరు శివశాంత్‌రెడ్డి అన్నారు. గురువారం దివీస్ ల్యాబరేటరీ వారి సౌజన్యంతో మండలంలో గొల్లపెల్లిలోని ప్రభుత్వ పాఠశాలకు ప్రహరీ నిర్మాణానికి సుమారుగా రూ.20 వేలతో నిర్మించ నున్న ప్రహరీ గోడ నిర్మాణ పనులు ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి అండాలు, ఉపాధ్యాయులు, దివీస్ ప్రతినిధులు సాయికృష్ణ, యాదయ్య, మల్లేశం పాల్గొన్నారు.